డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు అర్హులైన పేదలను గుర్తించాలి

ఆలేరుటౌన్ : ప్రభుత్వ అధికారులు నియోజకవర్గ కేంద్రంలో అర్హులైన నిరుపేదలను గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలని, పట్టణంలో ప్లాట్‌లో ఉన్న వారికి రూ.3 లక్షల చొప్పున అందేలాగా చూడాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేశ్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం కార్యాలయంలో మాటూరి జానమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలను అధికారులు ఇప్పటివరకు గుర్తించలేదన్నారు. ఆలేరులో బీరప్ప గుడి దగ్గర పేదలకు ఇచ్చిన పట్టాలు వారికి, ప్రభుత్వం పరంగా అన్ని విధాలుగా ఆర్థిక సాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బొడ్డు అంజనేయులు, సిహెచ్ రాజారెడ్డి, రాచకొండ కళ్యాణి, బేగం పూలమ్మ, జాంగిర్ బి ,చింతన నేలమ్మ, భాగ్యమ్మ , మొగులయ్య,విజయ, లక్ష్మి ,అండాలు, జంగ .సరల తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

మంగళవారం 21 ఫిబ్రవరి 2023

ప్రధాని మోడీ సంక్షేమ పథకాలు బూత్ స్థాయికి తీసుకెళ్లాలి

నవతెలంగాణ-నకిరేకల్

ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను బూతు స్థాయికి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ నాగ వర్షిత్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని చందంపల్లి గ్రామంలో ప్రజాగోష బీజేపీ భరోసా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చేపూరి రవీందర్, మండల వెంకన్న, మైల నరసింహ, యానాల శ్రీనివాసరెడ్డి, గుడుగుంట్ల సాయన్న, కొండేటి శ్రీను, పాలడుగు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారమయ్యేవరకు ఉద్యమం ఆగదు

- సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

నవతెలంగాణ -బీబీనగర్



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ఉద్యమం ఆగదని గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ గౌరవ అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 12న పాలకుర్తి నుండి ప్రారంభమైన పాదయాత్ర ఆదివారం సాయంత్రం యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ మండలానికి చేరుకుంది. సోమవారం మండల కేంద్రంలో పాటు రహింఖాన్ గూడ, రాఘవాపురం, వెంకిర్యాల, మక్త అనంతరం, గ్రామాల మీదుగా పాదయాత్ర కొనసాగింది, సందర్భంగా వెంకిర్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ పాదయాత్ర పూర్తి అయ్యేవరకు ప్రభుత్వం స్పందించి సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనమివ్వాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గ్యార పాండు, చాగంటి వెంకటయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వినోద్ కుమార్, మహేష్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరు మల్లేశం, గ్రామపంచాయతీ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పోట్ట యాదమ్మ, మండల కార్యదర్శి మంద యాదగిరి, యూనియన్ జిల్లా అధ్యక్షుడు బందెల బిక్షం, సిల్వర్ రమేష్, సీఐటీయూ నాయకులు గాడి శ్రీనివాస్, బండార శ్రీరాములు, కందాడి దేవేందర్ రెడ్డి, అంగన్వాడీ యూనియన్ నాయకులు షాహేద, పద్మ, అరుణ, తిరుమల జ్యోతి, జిఎంపిఎస్ నాయకులు ఎల్లంమల సత్యనారాయణ, సయ్యద్ ఉమార్, తదితరులు పాల్గొన్నారు.

వెబెక్స్ ద్వారా త్వరగా సమస్యల పరిష్కారం

- వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలి
- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



ప్రజావాణిలో అర్జీదారులు అందచేసిన దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో ఆదనవుకలెక్టర్లు పాటిల్ హేమంతకేశవ్, ఎస్.మోహన్‌రావులతో కలిసి పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఏర్పాటు చేసిన వెబెక్స్ ద్వారా ఆయా రెవెన్యూ డివిజన్ల వారీగా ఆర్డీఓలు, సంబంధిత తహసీల్దార్లతో అర్జీదారులు చేసుకున్న వివిధ సమస్యలపై అడిగి తెలుసుకొని సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అన్ని మండలాల ఎంపీడీఓలు, తమసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని వెబెక్స్ ద్వారా ఆయా మండలాల ప్రజా సమస్యలపై సమాధానం తెలపాలని సూచించారు.జిల్లాలో ఈ వేసవిలో ఎక్కడా నీటిఎద్దడి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజావాణిలో భూసమస్యల దరఖాస్తులు 33,డీఆర్‌డీఏ 18, ఇతర శాఖల దరఖాస్తులు 10 అందాయన్నారు.అట్టి దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.త్వరలో జిల్లా కార్యాలయాల్లో ఈ ఆఫీస్ విధానాన్ని ప్రవేశపెట్టనున్నట్టు తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ ఆఫీస్ విధివిధానాలు తదితర అంశాలపై జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్లు పాటిల్ హేమంతకేశవ్, ఎస్.మోహన్‌రావులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి ఒకటి నుండి ఈ ఆఫీస్ విధానాన్ని ప్రారంభిస్తామన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ఆఫీసులలో ఈ ఆఫీస్ ప్రారంభిస్తామన్నారు.మొదటగా ఈ నెల 26న జిల్లా కలెక్టరేట్‌లో ఈ ఆఫీస్ సేవలను ప్రారంభిస్తామని చెప్పారు.మార్చి ఒకటి నుండి కలెక్టరేట్‌తో పాటు ఆర్డీవో, జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో ఈ ఆఫీస్ సేవలు విస్తరణ చేపడ్తామన్నారు.నెల రోజుల అనంతరం జిల్లాలోని ఎంపీడీఓ ఆఫీస్‌తో పాటు అన్ని ఆఫీసులలో రెండోవిడత ఈ ఆఫీస్ విధానం ప్రారంభమవుతందన్నారు.ఇందుకు జిల్లాలోని అధికారులు, సిబ్బందికి ట్రైనింగ్ ఇస్తామన్నారు. ఆఫీస్ ఫైలింగ్ విధానం ఈ ఆఫీస్ సులభంగా ఉంటుందని తెలిపారు.ఏడేండ్లుగా ఇతర జిల్లాల్లో ఈ ఆఫీస్ విజయవంతంగా నిర్వహిస్తున్నారని, ఇప్పుడు సూర్యాపేట జిల్లాలో ప్రారంభించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అధికారులు ఆఫీసులకు సంబంధించిన సమాచారాన్ని ఈవో కలెక్టరేట్‌కు అందించాలని సూచించారు.ఈ ఆఫీస్ నిర్వహణ కోసం ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్, ఇతర సిబ్బందిని నియమిస్తామన్నారు.జిల్లాలో పని చేస్తున్న అన్ని కార్యాలయాల పూర్తి సమాచారం, విధి విధానాలు గూగుల్ తెలుగులో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయంలో సత్వరమే అందించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ సురేష్, డీఎఫ్ఓ సతీష్,డీఆర్డీఏ పీడీ కిరణ్‌కుమార్, సీపీఓ వెంకటేశ్వర్లు, డీఈఓ అశోక్, డీఏఓ రామారావునాయక్, డీహెచ్ఓ శ్రీధర్‌గౌడ్, ఐసీడీఎస్ పీడీ జ్యోతిపద్మ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బట్టీల్లో...బాల్యం...!

- పెద్దలతో పాటే చిన్నారులు పనుల్లోనే..
- కనీస వసతులు, రక్షణ చర్యలు కరువు
- కార్మికులను శ్రమదోపిడీకి గురి చేస్తున్న యజమానులు
- కొన్నిచోట్ల అసలు అనుమతులే కరువు
- తూతూ మంత్రంగా తనిఖీలు చేస్తున వైనం

నవతెలంగాణ-నల్లగొండ



ఇటుక బట్టీల్లో బాల్యం బుగ్గి అవుతూ..ఆ చిట్టిచేతులు చక్కని రాతకు, చదువుకు దూరమవుతున్నాయి. చేతిలో బలపం పట్టి చదుకోవాల్సిన చిన్నారులు ఇటుకలు మోస్తూ బట్టీల్లోనే మగ్గిపోతున్నారు. చాలిచాలనీ జీతాలు చెల్లించి కార్మికుల శ్రమను యాజమానులు దోచుకోవడంతో పాటు చిన్నారులను శ్రమ జీవులుగా మార్చి వేస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం విద్యాశాఖ సిబ్బందితో చేపట్టిన సర్వేలో ఎక్కువ మంది బడికి వెళ్లకుండా బట్టీల్లోనే పనులు చేస్తూ కనిపించడంతో వారిని దగ్గరలోని పాఠశాలల్లో



చేర్పించేందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో కూడా చాలా వరకు బట్టీల్లో పని చేస్తున్న చిన్నారులను గుర్తించారు. ఇదిలా ఉంటే ఇటుక బట్టీల నిర్వాహకులు నిబంధనలకు నీళ్లొదిలి ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. ఊరికి దూరంగా ఉండడంతో పాటు రహదారులకు దూరంగా ఉండి వాహనదారులకు ఆ బట్టీల వల్ల ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాల్సింది పోయి రోడ్డు పక్కనే బట్టీలను నిర్వహిస్తూ ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలుగజేస్తున్నారు. మరోపక్క బట్టీల్లో పనిచేసే కార్మికులకు కల్పించాల్సిన వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహించడమే కాదు ఎటువంటి రక్షణ చర్యలు చేపట్టడం లేదు. కార్మికశాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

ముందుస్తు ఒప్పందాలతో వెట్టిచాకిరి...

నల్లగొండ జిల్లాలో వందల సంఖ్యలో ఇటుక బట్టీలున్నాయి. ఇందులో పని చేయడానికి బట్టీల యజమానులు ఒరిస్సా, చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, బీహార్, జార్ఖండ్ తదితర రాష్ట్రాల నుంచి వలస కూలీలు కుటుంబాలతో సహ వచ్చి ఇటుక బట్టీల్లో పని చేస్తుంటారు. ఇటుక బట్టీల యాజమాన్యం ఆయా రాష్ట్రాలకు వెళ్లి కూలీలకు అడ్వాన్స్ చెల్లించి పనికి తీసుకోచ్చుకుంటారు. ఇదే అదునుతో విద్యాహక్కు, కార్మిక, వాల్టా చట్టాలను తుంగలో తొక్కుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. రోజుకు 8 గంటలు పని చేయాలనే నిబంధన ఉన్నా రాత్రింబవళ్లు పని చేయించుకుంటున్నారు. ఒప్పందం ప్రకారం కార్మికులకు వాయిదాల ప్రకారం జీతాలు చెల్లిస్తున్నారు. ఈ వాయిదాల్లో వారు ఎలాంటి అనారోగ్యానికి గురైనా, ప్రాణాలుపోయినా యజమానులు పట్టించుకోవడం లేదు. ప్రమాదాలు జరిగితే నష్టపరిహారం సైతం అందించకపోగా వారికి ఇచ్చిన అడ్వాన్స్‌లోనే కోతపెడుతున్నారు. బీమా సౌకర్యం కల్పించడం లేదు. ఊరు కాని ఊరు కావడం, బట్టీలు దాటి బయటకు వెళ్లే దారి కనిపించకపోవడంతో తమపై దౌర్జన్యాలు, వేధింపులు జరుగుతున్నా ఎవరికి చెప్పుకోలేని దుర్భర పరిస్థితుల్లో జీవనం కొనసాగిస్తున్నారు.

విద్యాహక్కు చట్టంకు తూట్లు పొడుస్తూ చిన్నారులతో పని చేయించుకోవడమే కాకుండా నిబంధనలను ఎక్కడా కూడా పట్టించుకోవడం లేదని తెలుస్తోంది.

అనారోగ్యం బారిన...

జిల్లాలో ఇటుక బట్టీలు జనావాసాలకు సమీపంగా వెలుస్తుండడంతో ఇటుకలను కాల్చినప్పుడు వచ్చేపొగ వల్ల కార్మికులతో పాటు, వాటి సమీప గ్రామ ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. ఇటుకల నుంచి వచ్చే పొగను పీల్చడం వల్ల చాలా మంది ఆస్తమా, ఉబ్బసం వంటి రోగాల బారిన పడుతున్నారని తెలుస్తోంది. వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వారికి ఆరోగ్య పరీక్షలు ప్రతీనెల చేయించాల్సి ఉండగా అది ఎక్కడా కానరావడం లేదు. నల్లగొండ జిల్లాలోని పలు గ్రామాలకు దగ్గరగా ఇటుక బట్టీలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రధాన రహదారి వెంట బట్టీలు పెట్టి వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడేలా చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. జనావాసాలకు దగ్గరగా ఇటుక బట్టీలు వెలుస్తున్నా, అనుమతి లేకుండా నడుస్తున్న కార్మికశాఖ, స్థానిక రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

తూతూ మంత్రంగా తనిఖీలు...

బడీడు పిల్లలు బడుల్లో చదువుకోవాలనే ఉద్దేశ్యంతో 6-14 సంవత్సరాల వరకు ప్రభుత్వం నిర్బంధ విద్యను అమలుచేస్తుంటే వాటిని అమలు పరుచడంలో అధికారులు మాత్రం విఫలమవుతున్నారు. కార్మిక, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు బట్టీల్లో నిబంధనలకు విరుద్ధంగా పనులు చేస్తున్న పిల్లలను గుర్తించేందుకు పలు సందర్భాల్లో తనిఖీలు చేపడుతున్నా అవి తూతూ మంత్రంగానే ఉంటున్నాయనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతీ ఏటా ఆపరేషన్ స్మైల్ పేరుతో చిన్నారులను గుర్తించడం సంబంధిత ఇటుక బట్టీల నిర్వాహకులకు చిన్నపాటి జరిమానాలు విధించి ఆ తర్వాత అటువైపు కన్నెత్తి చూడకపోవడం, కఠిన చర్యలు చేపట్టకపోవడంతోనే బట్టి నిర్వాహకులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని పేర్కొంటున్నారు. ఇటీవల విద్యాశాఖ అధికారులు చేపట్టిన బడి బయట పిల్లల సర్వేలో జిల్లాలోనే బట్టీల వద్దనే చిన్నారులు పాఠశాలలకు వెళ్లకుండా తమ తల్లిదండ్రులతో కలిసి పనులు చేయడం గుర్తించారంటే ఏ స్థాయిలో ఇతర విభాగాల పనితీరు ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా ఇటుక బట్టీలపై ప్రత్యేక దృష్టి సారించి చిన్నారుల బాల్యాన్ని బట్టీల్లోనే కరిగిపోకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పిల్లలతో పనులు చేస్తే కఠినమైన చర్యలు

ఖుష్బు గుప్తా (అదనపు కలెక్టర్)



జిల్లాలో ఎక్కడైనా బడి ఈడు పిల్లలతో ఇటుక బట్టీలలో బలవంతంగా పనులు చేయిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. జిల్లాలో బాల కార్మికులు ఉండటానికి వీలు లేదు. జిల్లాలో ఎక్కడైనా హోటళ్ళు, వ్యాపార సంస్థలు, వ్యవసాయ పొలాలు, ఇంట్లో బానిసలుగా పని చేస్తుంటే స్పెషల్ ఆపరేషన్ ద్వారా గుర్తించి అందుకు బాధ్యులైన వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటాం. ఇందుకు తరచుగా ఆపరేషన్ ముష్కాన్, ఆపరేషన్ స్మైల్‌తో పాటు లేబర్ ఆఫీసర్ ద్వారా జిల్లాలో పర్యవేక్షణ జరగాలని ఆదేశించాం. 14 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు పిల్లలను పనిలో చేర్చుకుంటే సెక్షన్ (3) పీ అండ్ ఆర్ అమెండ్మెంట్ యాక్టు 2016 ప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.14 సంవత్సరాల వయస్సు కంటే తక్కువ వయస్సు పిల్లలను పనిలో పెట్టుకుంటే రూ.50 వేల జరిమానా లేదా జైలు శిక్ష పడుతుంది.

నేటి నుండి యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలు



- ఆలయ ప్రారంభం తర్వాత తొలిసారి కొండపైన ఉత్సవాలు
- కళ్యాణం రోజు పట్టు వస్త్రాలు సమర్పించనున్న ముఖ్యమంత్రి

నవతెలంగాణ- యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం నుండి ప్రారంభం కానున్నాయి.11 రోజులపాటు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు చేశారు.ఆలయ ఉద్ఘటణ అనంతరం తొలిసారి కొండపైన నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలకు కోటి 50 లక్షలు బడ్జెట్ను కేటాయించినట్టు తెలిసింది.కొండపైన విద్యుత్ దీపాల అలంకరణ,ఆలయంలో పుష్పాలంకరణను చేపట్టారు. ఉత్సవాల్లో పాల్గొనేందుకు వీఐపీలకు కూడా దేవస్థానం అధికారులు ఆహ్వానాలు పంపారు.మంగళవారం ఉదయం 10 గంటలకు స్వస్తివచనంతో ప్రారంభమయ్యే బ్రహ్మో త్సవాలు మార్చ్ 3న శతకటాభిషేకంతో ముగుస్తాయి. బ్రహ్మోత్సవాల్లో ముఖ్య ఘట్టాలుగా పేర్కొనే ఎదుర్కోలు ను ఈనెల 27న తిరు కళ్యాణమును ఈనెల 28న రథోత్సవాన్ని 29న అత్యంత వైభవంగా చేపట్టనున్నారు. తిరు కళ్యాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కుటుంబ సమేతంగా హాజరై పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు.బ్రహ్మోత్సవాల్లో సామాన్య భక్తులు కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేస్తున్నట్లు గీతారెడ్డి తెలిపారు.



అఖిలభారత వ్యవసాయ సంఘం జాతీయ జనరల్ కౌన్సిల్ సభ్యులుగా కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ - భువనగిరి



అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం 10వ జాతీయ మహాసభలు పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కలకత్తా హౌరా పట్టణంలో ఈనెల 15 నుండి 19 జరుగగా ఈ మహాసభలలో తెలంగాణ రాష్ట్రం నుండి ఎన్నికైన సభ్యులలో కొండమడుగు నర్సింహ జాతీయ జనరల్ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఎత్తివేయాలని కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. ఆ కుట్రలో భాగంగానే ఇప్పటికే డిజిటల్ హాజరును తప్పనిసరి చేసిందని మరోపక్క ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఉపాదానికి కేటాయింపులను రూ. 30 వేల కోట్లకు తగ్గించిందని తెలిపారు. మరోపక్క ఆధార్ ఆధారిత వేతన చెల్లింపులకు సిద్ధమైందని దీంతో ప్రభుత్వ డేటా ప్రకారమే 57శాతం మంది కార్మికులు వేతనాలకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణనకు వ్యతిరేకంగా, ప్రజా పంపిణీ వ్యవస్థను కాపాడాలని, విద్య, వైద్యం, ఉపాధికి నిధులు కేటాయించాలని దేశవ్యాప్తంగా ప్రచారం నిర్వహించి ఏప్రిల్ 5 చలో పార్లమెంటు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ కూలీలు, పేదలు, ఉపాధి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

- మండల పర్యవేక్షణ అధికారి డాక్టర్ కాటం రాజు
- మండలంలో కొనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమం

నవతెలంగాణ- చౌటుప్పల్ రూరల్



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కంటి వెలుగు మండల పర్యవేక్షణ అధికారి డాక్టర్ కాటంరాజు కోరారు. మండలంలోని చిన్న కొండూరు గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో మూడు టీములుగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. 18ఏండ్లు నిండిన వారందరికీ కంటి పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు.చిన్న కొండూరు తోపాటు పంతంగిలో కొనసాగుతుందని తెలిపారు. చిన్న కొండూరు గ్రామంలో సోమవారం 130 మందికి కంటి పరీక్షలు చేసినట్లు పేర్కొన్నారు. కంటి అద్దాలు అవసరమైన వారికి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. చిన్న కొండూరులో మార్చి 3తేదీ వరకు కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు.గ్రామ సర్పంచ్ బక్క స్వప్న మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గ్రామంలోని పలువురికి కండ్ల అద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చెన్నబోయిన వెంకటేశం, డాక్టర్ మనిషా, సిహెచ్ఓ చంద్రశేఖర్, హెచ్ఈఓ సత్యనారాయణ, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్ట్ వాహనాలకు అనుమతి ఇవ్వాలి

భువనగిరి :బీబీనగర్ మండలం గూడూరు టోల్ గేటు వద్ద అక్రిడేషన్ కార్డు కలిగి ఉన్న జర్నలిస్టుల కార్లను టోల్ గెట్ అధికారులు కుంటి సాకులు చెబుతూ నీలిపివే యటం జరుగుతుందని అర్హత కలిగిన జర్నలిస్టు, రిపోర్టర్లు,కరస్పాండెంట్,ఫొటో జర్నలిస్టులకు సంబందించిన వాహనాలకు అనుమతి ఇవ్వాలని కోరుతూ జర్నలిస్టుల ఐక్య వేదిక ఆధ్వర్యం లో సోమ వారం కలెక్టర్ పమేలా సత్పతి, జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి లకు వినతిపత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో టీడబ్ల్యుజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల జలందర్, పలువురు జర్నలిస్టులు, ఫొటో జర్నలిస్టులు పాల్గొన్నారు.

వాలీబాల్ విజేతలకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-నేరేడుచర్ల



మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని దిర్శించర్ల గ్రామంలో దిర్శించర్ల వాలీబాల్ యూత్ ఆధ్వర్యంలో ఈనెల 18 19 20 తేదీలలో జరుగుతున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల విజేతలకు సోమవారం బహుమతులు ప్రదానం చేశారు.వాలీబాల్ క్రీడలు మూడు రోజులుగా ప్రశాంత వాతావరణంలో హోరాహోరీగా జరిగాయి. ప్రథమ బహుమతి వరంగల్ జట్టు 25 వేల రూపాయలు నగదుతో పాటు షీల్డ్, గెలుచుకోగా ద్వితీయ బహుమతి వెంకటేశ్ టీం 20 వేల రూపాయల నగదుతో పాటు షీల్డ్, తృతీయ బహుమతి నందిపాటి కిరణ్ టీం 15,116లు నగదుతో పాటు షీల్డ్, చతుర్థ బహుమతి త్రిపురారం టీం రూ.10 వేల నగదుతో పాటు షీల్డ్ అందుకున్నారు.ఈ సందర్భంగా విజేతలకు వైస్‌ఎంపీపీ తాళ్లూరి లక్ష్మీనారాయణ బహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్శించర్ల గ్రామంలో దాదాపు 150 మంది పైగా కానిస్టేబుల్ ఉన్నారని, అది కేవలం క్రీడల వల్లే సాధ్యమైందని క్రీడల వల్ల మనిషి శారీరకధారుడ్యంతో పాటు చురుకైన మెదడు కలిగి ఉంటారన్నారు.తద్వారా మంచి విద్యను అభ్యసించి అధికమార్కులు పొంది మంచి ఫలితాలు రాబట్టవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కర్నె.నాగిరెడ్డి ఎలీషా, కర్దం పాండయ్య, ఆకుల జగతయ్య, మిడతలపల్లి శ్రీనివాస్, కుంటి గొర్ల లింగయ్య పాల్గొనగా ఎంపైర్లుగా సీతారాంరెడ్డి ముక్కంటి యాదగిరి విజయ్‌రెడ్డి వ్యాఖ్యతగా పి.వెంకటేశ్వర్లు వ్యవహరించగా ఈ టోర్నమెంట్‌లో మొత్తం 44 జట్లు పాల్గొన్నాయి.

పెట్రోల్, డీజిల్, గ్యాస్‌లను జీఎస్టీ పరిధిలోకి తేవాలి



మోతె: పెట్రోల్, డీజిల్,గ్యాస్‌లను జీఎస్టీ పరిధిలోకి తేవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు.సోమవారం మండలకేంద్రంలో పార్టీ గ్రామ శాఖ సమావేశాలు పాల్గొని ఆయన మాట్లాడారు.అడ్డూఅదుపు లేకుండా పెరిగిపోయిన పెట్రోలియం ఉత్పత్తి ధరలతో ప్రత్యక్షంగా, పరోక్షంగా అన్ని రకాల వస్తువులపై పన్ను భారం పడిందన్నారు.పేద,మధ్యతరగతి ప్రజలు అధిక ధరలతో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు జీఎస్ గ్రామ కార్యదర్శి గురజాల నాగయ్య ,దోసపాటి శ్రీను, చర్లపల్లి మల్లయ్య, ఇండ్ల వెంకన్న, వెంకటమ్మ,అనసూర్య, పుష్ప పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ



దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా వచ్చే ఆగస్టు 7వ తేదీన కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డులను అందించుటకు అర్హులైన చేనేతల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు ద్వారక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 31 డిసెంబర్ 2022 నాటికి 30 ఏండ్ల వయసు కలిగి ఉండి 10 ఏండ్ల అనుభవం ఉన్నవారు, డిజైన్‌లో 20 ఏండ్ల వయసు కలిగి ఉండి ఐదేండ్ల అనుభవం ఉన్నవారు అర్హులని తెలిపారు. సూచించిన అర్హత గలవారు ఏప్రిల్ 15 నాటికి దరఖాస్తులను సహాయ సంచాలకులు నల్లగొండ కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు. చేనేత కళాకారులకు చేనేత డిజైన్లు వారి వృత్తులో నైపుణ్యత, ప్రత్యేకతల ఆధారంగా అవార్డులను అందజేస్తారని తెలిపారు. అవార్డు గ్రహీతలకు 25వేల రూపాయల నగదు, చేనేత శాలువా, మెమొంటో, సర్టిఫికెట్‌తో సత్కరిస్తారని తెలిపారు.

వట్టిమర్తిలో నిఘా కెమెరాల ఏర్పాటు

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన దాత సహకారంతో ఏర్పాటు చేసిన 12 సీసీ కెమెరాల కంట్రోలింగ్ గదిని సోమవారం నార్కట్‌పల్లి సీఐ శివరాంరెడ్డి, ఎస్సై ధర్మలు ప్రారంభించారు. గ్రామంలో నేర నియంత్రణకు పాలకవర్గం సీసీ కెమెరాల ఏర్పాటు చేయడానికి చొరవ తీసుకోవడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పాలకవర్గానికి, దాత బూరుగు శ్రీనివాస్‌కు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాగర్ల నరేష్, నేతలు పాల్గొన్నారు.

నిరీక్షణ ఫలించేనా!

- **నేటి నుండి డబల్ బెడ్‌రూమ్ ఇండ్లకు దరఖాస్తుల స్వీకరణ**
- **48 వార్డులకు 12 కేంద్రాల ఏర్పాటు**
- **జిరాక్స్ సెంటర్లలో లభించునున్న దరఖాస్తు ఫారాలు**

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్మించి ఇస్తానన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం ఏండ్లు గడిచినా పూర్తి కాలేని స్థితిలో ఉంది. పేదవారు తన సొంతింటికలను సహకారం చేసుకునేందుకు ఎన్నో ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న నిరీక్షణకు ఫలితం ఇప్పటిలో దక్కేలా కనిపించడం లేదని పలువురు పట్టణవాసులు పేర్కొంటున్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి లబ్ధిదారుల ఎంపికను వేగవంతంగా పూర్తిచేసి పేదలకు ఇండ్లను అందివ్వాలని చేసే ప్రభుత్వ ప్రయత్నం ఫలించేలా లేదు. ఎంతోకాలంగా ఇండ్ల నిర్మాణాలను చేపట్టిన అవి నేటికీ పూర్తిస్థాయిలో నిర్మాణాలకు నోచుకోకపోవడమే అందుకు గల కారణం. గృహ నిర్మాణ పనులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. పట్టణ కేంద్రాలలో లబ్ధిదారుల ఎంపికను ఈనెల 26 వరకు పూర్తిచేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి జిల్లా కలెక్టర్‌ను ఇప్పటికే ఆదేశించారు. గత గురువారం హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు, లబ్ధిదారుల ఎంపికపై సమీక్షించారు. దీంతో జిల్లా అధికారులు నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలో పట్టణ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించేందుకు సిద్ధమయ్యారు. నేటి నుండి ఈనెల 26 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు.

12 కేంద్రాలలో దరఖాస్తుల స్వీకరణ...

నల్లగొండ పట్టణంలో 48 వార్డులు ఉన్నాయి. దరఖాస్తుల స్వీకరణ కోసం మున్సిపల్ అధికారులు నాలుగు వార్డులకు ఒక కేంద్రంగా 12 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒకటవ కేంద్రాన్ని పట్టణంలోని ఎల్లమ్మ గుడి దగ్గర స్వరాజ్ భవన్ వద్ద ఏర్పాటు చేశారు. ఇక్కడ 1,2, 18, 19 వార్డులకు సంబంధించిన దరఖాస్తులను తీసుకొని ఉన్నారు. రెండవ కేంద్రాన్ని కేశవరాజు పల్లి ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేశారు. అక్కడ 3, 4, 5, వార్డులకు సంబంధించి, మూడవ కేంద్రాన్ని డైట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేశారు. అక్కడ 20, 21, 22, 43 వార్డులకు సంబంధించి, నాలుగవ కేంద్రాన్ని మన్యం చెలకలోని కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసి 6, 23, 24,



44, వార్డులకు సంబంధించిన దరఖాస్తులను తీసుకోనున్నారు. ఐదవ కేంద్రాన్ని దుప్పలపల్లి రోడ్‌లోని లెప్రసీ హాస్పటల్ హాస్టల్ నందు ఏర్పాటు చేసి 7, 8, 9, 10 వార్డులు, ఆరవ కేంద్రాన్ని ఓల్డ్ సిటీలోని జేబీఎస్ స్కూల్లో ఏర్పాటు చేసి 11, 12, 25, 26 వార్డులు, ఏడవ కేంద్రాన్ని శ్రీకృష్ణ నగర్‌లోని యాదవ భవనంలో ఏర్పాటుచేసి 27 నుండి 30 వ వార్డు వరకు, ఎనిమిదవ కేంద్రాన్ని శ్రీనగర్ కాలనీ పార్క్ వద్ద ఏర్పాటు చేసి 31 నుంచి 34 వ వార్డు వరకు, 9వ కేంద్రాన్ని ఇండస్ట్రియల్ ఏరియాలోని కమ్యూనిటీ హాల్ నందు ఏర్పాటుచేసి 13 నుంచి 17 వార్డుల వరకు, పదవ కేంద్రాన్ని రాఘవేంద్ర కాలనీలోని కమ్యూనిటీ హాల్ నందు ఏర్పాటుచేసి 35 నుండి 37 వార్డుల వరకు, 11వ కేంద్రాన్ని శివాజీ నగర్ లోని టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసి 38, 39,40,48 వార్డుల వరకు, 12వ కేంద్రాన్ని జిల్లా పరిషత్ ఎదురుగా గల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద ఏర్పాటుచేసి అక్కడ 41,42,45,46,47 వార్డులకు సంబంధించిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఈ 12 కేంద్రాలలో మున్సిపల్ సిబ్బందితో పాటు మండల పంచాయతీ అధికారులు (ఎంపీ వో) కూడా ఉండనున్నారు. దరఖాస్తు ఫారాలు నల్లగొండ పట్టణంలోని జిరాక్స్ సెంటర్లలో అందుబాటులో ఉంచినట్లు అధికారులు పేర్కొంటున్నారు. గతంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారు కూడా తిరిగి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొంటున్నారు. దరఖాస్తుదారులు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవలసి ఉంటుంది. దరఖాస్తుదారులు ఆధార్ కార్డ్, ప్రస్తుతం ఉన్న ఆహార భద్రత కార్డ్, పాత రేషన్ కార్డు జత చేయాలని, ఫోటో తప్పనిసరి కాదని అధికారులు చెబుతున్నారు.

వెనువెంటనే దరఖాస్తుల విచారణ...

ఉదయం నుండి సాయంత్రం వరకు స్వీకరించిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు అధికారులు విచారణ చేయనున్నారు. విచారణ కోసం 12 ఎంక్వయిరీ టీంలను ఏర్పాటుచేసి వారికి నల్లగొండ ఆర్డీవో కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం కూడా పూర్తి చేశారు.

పూర్తికాని నిర్మాణాలు...

నల్లగొండ పట్టణంలోని జిల్లా కలెక్టరేట్ వెనుక భాగంలో పేదలకు నిర్మించ తలపెట్టిన 552 డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పనులు ఇంకా నత్త నడకనే కొనసాగుతూ ఉన్నాయి. కేవలం భవనాలు మాత్రమే నిర్మించబడి ఉన్నాయి. వాటికి కావలసిన మౌలిక వసతులైన విద్యుత్, నీటి వసతి, రోడ్డు సదుపాయం వంటి ఇతరత్రా పనులు ఏవి కూడా నేటికీ పూర్తి కాలేదు. అలాంటప్పుడు డబల్ బెడ్ రూముల పంపిణీ ఎలా సాధ్యం అని పలువురు ప్రశ్నిస్తున్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తిస్థాయిలో అర్హుల పంపిణీకి అందుబాటులోకి రావాలంటే దాదాపు మూడు నెలలకు పైగా సమయం పట్టే అవకాశం ఉందని సంబంధిత శాఖకు చెందిన పలువురు ఉద్యోగులే పేర్కొంటూ ఉండటం గమనార్హం.

పైరవీలకు తావు లేకుండా ఎంపిక

జయచంద్ర రెడ్డి (నల్లగొండ ఆర్డీఓ)



డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం అర్హులైన పేదలని మాత్రమే ఎంపిక చేస్తాం. ఎలాంటి అవినీతి ఆరోపణలకు, రాజకీయ పైరవీలకు తావు లేకుండా ఎంపిక జరుగుతుంది. ఎవరికి ఎలాంటి లంచం ఇవ్వాల్సిన అవసరం లేదు. పట్టణ ప్రజలు ఏర్పాటు చేసిన కేంద్రాలలోనే దరఖాస్తు చేసుకోవాలి. జిల్లా కలెక్టరేట్, ఆర్డీవో, మున్సిపల్ కార్యాలయాలలో దరఖాస్తులు ఇవ్వరాదు. గృహనిర్మాణ శాఖ ఫార్మేట్‌లో ఉన్న దరఖాస్తు ఫారంలో మాత్రమే దరఖాస్తు చేయాలి. గడువు పెంచడం ఉండదు. సూచించిన తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలి.

పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

- **మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి**
- **సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి**

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పాలకుర్తి నుంచి పట్నం వరకు జరిగే గ్రామపంచాయతీ కార్మికుల పాదయాత్రకు సంఘీభావంగా సోమవారం నల్లగొండ మండల ఎంపీడీవో కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు సుమారు 7 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించి అనంతరం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 30 ఏండ్ల నుండి గ్రామపంచాయతీ కార్మికులు తమ వయసంత గ్రామ పంచాయతీకి సేవ చేయడానికి వినియోగించినారన్నారు. వారితో ప్రభుత్వం ఎట్టి చాకిరి చేయించుకుని ఇప్పటివరకు కనీస వేతనం అమలు చేయకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక ఏండ్లు పోరాడి జీవో నెంబర్ 51ని సాధించుకున్నారని, అంతలోనే మల్టీ పర్పస్ వర్కర్ విధానంతో కార్మికులను కట్టు బానిసలు చేసి కార్మికుల చేత తమకు రాణి పనులు బలవంతంగా చేయిస్తూ వారి మరణాలకు కారణమవుతున్నారన్నారు. ఇలా మరణించిన వారికి ఎలాంటి భద్రత లేదని వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయన్నారు. జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ. సలీం మాట్లాడుతూ బిల్ కలెక్టర్, కారోబార్లకు స్పెషల్ స్టేటస్ కల్పించి అర్హులైన వారందరిని జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా గుర్తించాలన్నారు. కార్మికులకు ప్రమాద బీమా, పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల పాదయాత్ర పట్నం చేరుకునేలోపు సమస్యలు పరిష్కారం చేయకపోయినట్లయితే ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, ఏర్పుల యాదయ్య, కానుగు లింగస్వామి, దయానంద్, అద్దంకి నరసింహ, పోలే సత్యనారాయణ, భీమగాని, గణేష్, యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్ర అరుణ, పొన్న అంజయ్య, వడ్డేపల్లి యాదయ్య, సలివోదు సైదాచారి, వరికుప్పల ముత్యాలు, కృష్ణ, సంజీవ, చింతకింది భద్రయ్య, రాములు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

భూ సేకరణను వేగవంతం చేయాలి

- **జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి**

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



దేవరకొండ నియోజక వర్గం పరిధిలో ఏఎంఆర్‌పీ ప్రాజెక్ట్, డిండి ఎత్తి పోతల పథకం కింద నిర్మిస్తున్న రిజర్వాయర్‌ల భూ సేకరణను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దేవరకొండ శాసన సభ్యులు రవీంద్ర కుమార్‌తో కలిసి నియోజక వర్గ పరిధిలో ఏఎంఆర్‌పీ ప్రాజెక్ట్, డిండి ఎత్తిపోతల పథకం కింద భూ సేకరణ, ఆర్ అండ్ ఆర్, పొడు భూములపై సమీక్షించారు. భూ సేకరణ వేగ వంతం చేయాలని, భూ నిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లింపు చేయాలని, ఆర్ అండ్‌ఆర్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రాజ్ కుమార్, రెవెన్యూ, అటవీ అధికారులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులను సమావేశ పరచి అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుతో కలిసి ప్రజల నుండి పిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి పిర్యాదు దారులు 55 పిర్యాదులు అందించారని, వాటిలో ధరణికి సంబంధించిన భూ సమస్యలపై, ఆసరా పెన్షన్లు, ఇతర సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. వాటిని సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీఎం శ్రీనివాసులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి ఆశయాలను సాధించాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ

నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి ఆశయాలను సాధించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. సోమవారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి డబ్బికార్ మల్లేష్ పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. పేద ప్రజల పక్షాన నిరంతరం ఉద్యమాలు, అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఎమ్మెల్యేగా నియోజవర్గ అభివృద్ధికి పాటుపడ్డారన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం ఎంతో కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. సీపీఐ(ఎం) నిర్మాణానికి ఎంతో కృషి చేశారని, ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, దిరవత్ రవినాయక్, జగదీష్ చంద్ర, తిరుపతి రామ్మూర్తి, రాగిరెడ్డి మంగారెడ్డి, పరుశురాములు, నంద్యాల వెనుధర్ రెడ్డి, ఆయూబ్, బీఎం.నాయుడు, వాడపల్లి రమేష్, మల్లయ్య,



కేతపల్లి

బాబునాయక్, బిక్షం, ఆకారపు రాములు రామారావు, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

కేతపల్లి: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల శ్రీనివాసరెడ్డి జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్నవెంకులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో నంద్యాల శ్రీనివాస్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిన్నవింకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు కోట లింగయ్య, సీపీఐ(ఎం) నాయకులు సాదే నాగయ్య, చౌగోని నాగయ్య, వీరబోయిన పల్లయ్య, గోలి ఎల్లయ్య, పాల్గొన్నారు.



ఎస్ఎల్బీసీ పనులకు నిధులు కేటాయించాలని ధర్నా

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

ఎస్ఎల్బీసీ సొరంగం పనులకు 1500 కోట్ల రూపాయలను మంజూరు చేసి పనులను పూర్తి చేయాలని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. ఎస్ఎల్‌బీసీ పనులకు నిధులు కేటాయించాలని కోరుతూ పీఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో రైతులు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎల్బీసీ సొరంగ మార్గం పనులలో జపాన్ మిషనరీ చెడిపోయి, పనులు ఆగిపోయి సంవత్సరం కావస్తున్న ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం దక్షిణ తెలంగాణ ప్రాజెక్టుల వివక్షకు నిదర్శనమని ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇప్పటికైనా కావలసిన నిధులను కేటాయించి వెంటనే పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌పీఎస్ నాయకులు దేప శ్రీనివాస్‌రెడ్డి, మారగోని శ్రీనివాసగౌడ్, గోపగోని శ్రీనివాసగౌడ్, పోలగోని సైదులుగౌడ్, చేను శ్రీనివాస్‌నేత, నకిరెకంటి వెంకన్న, ఇరుగు యాదగిరి, మారగోని సత్యనారాయణ, ఊర వెంకన్న, గుమ్మడెల్లి రామ్మూర్తి పటేల్, ఎండీ. జహంగీర్, ఎస్‌కే.జానీ, ఎండీ.నజీర్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం కేతపల్లి మండలం బొప్పారం గ్రామంలో సర్పంచ్ కర్ర ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం నకిరేకల్ మండలం నోముల గ్రామంలో కో ఆప్షన్ సభ్యులు ఖాసిం ఖాన్ ఆధ్వర్యంలో వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పార్టీలో చేరిన వారిలో కుంభం శివయ్య, నీలం మల్లయ్య, సైది రెడ్డి, వీరయ్య, సైదులు, సతీష్ మల్లయ్య, నిదుర రమేష్, సన్నాయిలా సోమయ్య, పాపి రెడ్డి, ఎస్.కె. పాటొద్దీన్, ఎస్.కె, నబి, నిదుర నాగ మల్లేష్, జాంపంగి శ్రీను ఉన్నారు.

నేటి నుంచి దరఖాస్తులపై విచారణ

- **విచారణ అధికారులుగా నియామకం**
- **తప్పుదారి పట్టిస్తే కఠిన చర్యలు : ఆర్డీఓ**



నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక చేసేందుకు వచ్చిన దరఖాస్తులపై నేటి నుంచి విచారణ చేయాలని ఆర్డీవో బీ.చెన్నయ్య అధికారులను ఆదేశించారు. సోమవారం తన కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పట్టణంలోని 48 వార్డులలో ఆయా వార్డు పరిధిలో ఈనెల 19 నుండి అర్హులైన వారి నుంచి దరఖాస్తుల స్వీకరించామని ఆ దరఖాస్తులపై సమగ్ర విచారణ చేపడుతున్నట్లు తెలిపారు. విచారణ అధికారుల బృందాలుగా ఏర్పాటు చేశామని, నేటి నుంచి అధికారులు వచ్చిన దరఖాస్తుల ఆధారంగా క్షేత్రస్థాయిలో విచారణ చేస్తారని తెలిపారు. విచారణ అధికారులు దరఖాస్తుదారుల వద్దకు వచ్చినప్పుడు అవసరమైన సమాచారం, ధృవీకరణ పత్రాలు చూపించాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ దరఖాసుదారులు కుల ధ్రువీకరణ పత్రాలు అందజేయాలని సూచించారు. విచారణ అధికారులు నిష్పక్షపాతంగా సమర్ధవంతంగా విచారణ చేపట్టాలని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విచారణ అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చిన, తప్పుదోవ పట్టించిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విచారణ అధికారులకు దరఖాస్తుదారులు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని మర్రూరు గ్రామంలో పలు బాధిత కుటుంబాలను సోమవారం బీఆర్ఎస్ నాయకులు బాచుపల్లి గంగాధర్‌రావు పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందజేశారు. గ్రామానికి చెందిన పుట్ట యాదయ్య ఇటీవల మృతి చెందగా రూ. 10 వేలు, నర్సింగు బుచ్చమ్మ కుటుంబ సభ్యులకు రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భీమన పెళ్లి సతీష్ గౌడ్, నాగేష్, నర్సింగ్ ఉపేందర్, నక్కల గణేష్, సంగం చింటూ, పవన్, యశ్వంత్, పుట్ట శ్రవణ్, ఉపేందర్, సతీష్, నాగార్జున, శివ, సైదులు, నకరికంటి శ్రీధర్ పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేసేందుకు కేసీఆర్ కుట్ర

- **ఎన్నికల్లో లబ్ధి పొందెందుకే దరఖాస్తుల స్వీకరణ**
- **ఇండ్లు పంపిణీ చేసి హామీని నిలబెట్టుకోవాలి**
- **చెవిలో కాలిఫ్లవర్ పెట్టుకుని మాజీ ఎమ్మెల్యే రేపాల నిరసన**

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రజలను మోసం చేసేందుకు కేసీఆర్ కుట్ర చేస్తున్నాడని, వచ్చే ఎన్నికల్లో రాజకీయంగా లబ్ధి పొందేందుకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దరఖాస్తుల స్వీకరణ చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే రేపల్లె శ్రీనివాస్ ఆరోపించారు. సోమవారం పట్టణంలోని నవజీవన్ స్కూల్ దరఖాస్తులు స్వీకరణ కేంద్రం వద్ద అర్ధ నగ్నంతో చెవులో కాలిఫ్లవర్ పెట్టుకొని డప్పులు కొట్టుకుంటూ వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల మద్దతు కూడగట్టుకునేందుకు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ తెరపైకి తెచ్చారని విమర్శించారు. పట్టణ శివారులో కేవలం 540 మాత్రమే నిర్మించారని, ఇప్పుడు వేలాది దరఖాస్తులు వస్తున్నాయని ఎంతమందికి ఇల్లు పంచుతారని ప్రశ్నించారు. 9 ఏళ్ల కాలంలో అమలు కానీ హామీలను ఒకేసారి అమలు చేస్తున్నట్లు ప్రజల మభ్యపెడుతున్నాడని చెప్పారు. ఆయా ప్రాంతాలలో గ్రామాలలో తక్కువ ఇండ్లు నిర్మిస్తున్నారని అక్కడ ఉన్న పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. ప్రజల చెవిలో పూలు పెట్టి కేసీఆర్ మోసం చేస్తున్నాడని ప్రజలకు గమనించాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్కటి హామీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు. రైతులకు లక్ష రుణమాఫీ పూర్తిగా చేయాలని, ఉద్యోగాలు వచ్చేంతవరకు నిరుద్యోగులకు భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు రైతుబంధు పథకం వర్తింపచేయాలని, అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ నిర్మించి ఇవ్వాలని, స్థలం ఉన్న వారికి ఐదు లక్షల ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొలగాని వెంకటేష్ గౌడ్, హరి ప్రసాద్, నాగేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ అమరవీరుల కుంటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ మలిదశ ఉద్యమ వీరుడు, అమరుడు సిరిపురం యాదయ్య 13వ వర్ధంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం వద్ద ఆయన చిత్ర పటానికి జాజుల పూల మాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. సిరిపురం యాదయ్య తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో క్రియాశీలకంగా పాల్గొన్నాడని, ఉద్యమ సమయంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. అమరుల త్యాగాల పునాదుల మీదనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని, అమరుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, కుమ్మరికుంట్ల సుధాకర్, చేగొండి మురళియాదవ్, దాసరాజ్ జయరాజ్, మల్లికంటి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఫొటో ఎగ్జిబిషన్

నవతెలంగాణ-నల్లగొండ



అంతర్జాతీయ భాషాదినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయం ఆడిటోరియంలో మంగళవారం ఫోటో ఎగ్జిబిషన్ తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖా సహకారంతో నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రేగట్టే మల్లిఖార్జున్‌రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యలయంలో పోటో ఎగ్జిబిషన్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యుత్‌శాఖా మంత్రి జగదీశ్‌రెడ్డి పోటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషతు చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి, నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డితోపాటు ఇతర శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గోననున్నట్లు చెప్పారు. యూనస్ ఫరాన్ సేకరించిన నల్లగొండ జిల్లా ప్రజల భాషా, సాంస్కృతిక, జీవనవిధానం తెలిపే వంద సవంత్సరాల నాటి సూమారు 500 ఛాయచిత్రాల ప్రదర్శన ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ, తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖా అంతర్జాతీయ భాషాదినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న పోటో ఎగ్జిబిషన్‌లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గోని విజయవంతచేయలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖా ప్రతినిధి యూనస్ ఫరాన్, సీనియర్ అసిస్టెంట్ ఎన్. నర్సింహ్మారెడ్డి, అసిస్టెంట్ లైబ్రేరియన్ కట్ట నాగయ్య, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోనే ఏరియాస్పత్రిలో సోమవారం పట్టణానికి చెందిన కోలపూడి మనోజ్ జన్మదినం సందర్భంగా ఆయన తల్లిదండ్రులు ఆస్పత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షుడు కోలపూడి యోహాన్ శ్రీనివాసరెడ్డి, సీఎస్ఐ పాస్టర్ ట్రెజరర్ పోలాపూడి జ్యోతి, యశ్వంత్, బిట్టు, సైదా, నాగరాజు పాల్గొన్నారు

జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-నేరేడుచర్ల

జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జనసేన హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సరికొప్పుల నాగేశ్వరరావు సోమవారం ప్రారంభించారు.నేరేడుచర్ల మండలంలోని జాన్ పహాడ్‌రోడ్‌లో గల జేపీఎస్ ఆటో యూనియన్ వారికి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు గురించి వివరించారు.అనంతరం పార్టీ క్యాలెండర్‌ను ఆవిష్కరించి క్రియాశీలక సభ్యత్వం నమోదు చేయించారు.ఈ కార్యక్రమంలో సాయిచరణ్, మధు, శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు, నర్సింహా నాయుడు, జహంగీర్, వెంకటేశ్, శ్రీను, అంజి, జేపీఎస్ ఆటో యూనియన్ సభ్యులు, పాల్గొన్నారు.





బెట్టెతండాలో రూ.కోటి అభివృద్ధి పనులు

నవతెలంగాణ-పాలకవీడు

నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో సుమారు కోటి రూపాయలతో బెట్టేతండా గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులు జరిగాయని ఆ తండా సర్పంచ్ మాలోతు మోతిలాల్‌నాయక్ తెలిపారు. సోమవారం ఆ గ్రామంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చొరవతో ఎస్ఆర్ ఈజీఎస్ నుండి మంజూరైన రూ 10 లక్షల నిధులతో చేపడుతున్న సీసీరోడ్డు నిర్మాణపనులను ప్రారంభించి మాట్లాడారు.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో లేకపోయినప్పటికీ అభివృద్ధి ప్రదాతగా పేరొందిన ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బెట్టెతండా, పాడ్యాతండాలలో వీధి వీధినా 100 శాతం సీసీరోడ్లు, సీసీడ్రెయిన్లు, లింకురోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు.కోరిన వెంటనే నిధులు మంజూరు చేస్తున్న ఉత్తమ్‌కు గిరిజనతండాల అభివృద్ధిపై ఉన్న చిత్తశుద్ధి వెల్లడవుతుందన్నారు.నిధుల మంజూరుపై గిరిజన ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మాలోతు హతీరామ్, గ్రామకార్యదర్శి లక్ష్మీ, కాంగ్రెస్ నాయకులు బండావత్ శివాజీ, బండావత్ కిషన్, బండావత్ శ్రీను,బండావత్ నాగేందర్, మాలోతు మంగీలాల్, మాలోతు విక్రమ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వాసవిక్లబ్‌ల సేవలు విస్తరించాలి

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

వాసవిక్లబ్‌లు తమ సేవలను విస్తరించాలని, మరింతగా పేద ప్రజలకు సేవలందించాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.ఆదివారం రాత్రి స్థానిక రవి ఫంక్షన్‌హాలులో జరిగిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ 104 డిస్ట్రిక్ట్, వాసవి క్లబ్ సూర్యాపేట, ఇతర క్లబ్‌ల నూతన కమిటీల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.వాసవిక్లబ్‌ల ద్వారా నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు వ్యాపారం కోసం వడ్డీ లేని రుణాలివ్వడం హర్షణీయమన్నారు.చనిపోయిన ఆర్యవైశ్య కుటుంబానికి వాసవి కుటుంబ సంక్షేమపథకం ద్వారా రూ.5 నుండి రూ.10 లక్షల వరకు సహాయం చేయడం గొప్పవిషయమన్నారు.స్వచ్ఛందసంస్థలు సేవ చేయడానికి అనేక అవకాశాలు వుంటాయన్నారు.కానీ ప్రభుత్వపరంగా సహాయం చేయడానికి అనేక నియమ నిబంధనలు అడ్డు వస్తాయని తెలిపారు.ప్రభుత్వం సహాయం చేయలేని చోట వాసవి క్లబ్ వంటి స్వచ్ఛందసంస్థలు సహాయం చేసి ప్రజలను ఆదుకోవాలని కోరారు.పట్టణంలో తమ వంతు సేవలు అందిస్తున్న వాసవి క్లబ్ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం సేవా కార్యక్రమంలో భాగంగా ఎస్‌సీసీ విద్యార్థులకు మంత్రి చేతులమీదుగా షూలు పంపిణీ నిర్వహించారు.అంగన్‌వాడీలకు ఆర్థికసాయం అందజేశారు.నిరుపేద మహిళలకు వాసవి క్లబ్ ప్రెసిడెంట్ బెలిదె శ్రీనివాస్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రెటరీ ఇరుకుల రామకృష్ణ, యాదా నాగేశ్వరరావు చైర్మన్ ఫైనాన్స్, ఎన్నికలు, ప్రాజెక్టులు వాసవి క్లబ్‌ల ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ డెయిరీ డెవలప్‌మెంట్ చైర్మెన్ సోమా భరత్‌కుమార్, బీఆర్ఎస్ పట్టణఅధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, పార్టీ రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాష్, ఉప్పల ఆనంద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఉప్పల లలితాదేవిఆనంద్, ప్రముఖ పారిశ్రామిక వేత్త మీలామహదేవ్, మీలావాసుదేవ్, బండారు రాజా, కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్, గోంద్రాల అశోక్, చల్లా లక్ష్మీకాంత్, కలకోట లక్ష్మయ్య, రాచకొండ శ్రీనివాస్, జిల్లా గవర్నర్ వంగవేటి గురుమూర్తి, సింగిరికొండ రవీందర్, బండారు సత్యనారాయణ, తోట శ్యామ్‌ప్రసాద్, గుండా శ్రీదేవి, రాచర్ల కమలాకర్, కో ఆప్షన్‌సభ్యులు వెంపటి సురేష్, పివివి లక్ష్మీనారాయణ, గుండా శ్రీధర్, తల్లాడ సోమయ్య, గుండా ఉపేందర్, పబ్బతి ప్రవీణ్, పబ్బతి వేణుమాధవ్, బండారు రమేష్, గుండా మురళి పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు సంక్షేమ కార్యక్రమాలు

పేదల జీవితాల్లో వెలుగులను నింపాలని రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అందజేస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి తెలిపారు.సోమవారం స్థానిక మంత్రి క్యాంప్ ఆఫీస్ పక్కనగల మార్కెట్‌యార్డులో జిల్లా షెడ్యూల్ కులాల సేవా సహకార అభివృద్ధి సంస్థ ద్వారా చిరు వ్యాపారులకు చెక్కులు అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు.జిల్లాలోని 282 షెడ్యూల్ కులాల నిరుపేదలకు,చిరువ్యాపారులకు పంపిణీ చేస్తాన్నారు.నియోజకవర్గంలోని 84 మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికి 50 వేల రూపాయల చొప్పున చిరు వ్యాపార నిమిత్తం చెక్కులను అందజేస్తున్నామన్నారు.దీనిలో ఏడుగురు కుట్టుమిషన్ కోసం దరఖాస్తు చేసుకున్నారని, వారికి కూడా ఏడు కుట్టుమిషన్లు అందజేస్తామన్నారు.అన్ని వర్గాల వారికి అండగా ఉంటూ అనేక సంక్షేమకార్యక్రమాలు ఏర్పాటు చేసి దళిత కుటుంబాలను ఆదుకుంటుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం రాకముందు రాష్ట్ర పరిస్థితి, ఏర్పడిన తర్వాత అభివృద్ధిని ప్రజలు చూస్తున్నారని పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు అన్ని రంగాలలో అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ఇచ్చిన పైసాను పొదుపు చేసి అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తారన్నారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమల అన్నపూర్ణ, జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, సూర్యాపేట జెడ్పీటీసీ జీడిభిక్షం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ఉప్పల లలిత ఆనంద్, పెన్‌పహడ్ ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్పీటీసీ అనిత, చివ్వెంల జెడ్పీటీసీ సంజీవ్‌నాయక్, డీఆర్ఓ రాజేంద్రకుమార్, మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బి.శిరీష పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి



నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

సీసీరోడ్లనిర్మాణపనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఎంపీపీ చింతా కవితారాధారెడ్డి అన్నారు.సోమవారం మండలపరిధిలోని గుడిబండ గ్రామంలో సీసీరోడ్డు నిర్మాణపనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు.గ్రామాల అభివృద్ధితోనే గ్రామ స్వరాజ్యం సాధ్యం అవుతుందన్నారు.సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి రూ.కోట్ల నిధులు విడుదల చేస్తున్నారన్నారు.తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తర్వాత గ్రామాల రూపురేఖలు మరాయన్నారు.గత పాలకుల నిర్లక్ష్యంతో గ్రామాలు వెనుకబడి పోయాయన్నారు.ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ సహకారంతో అన్ని గ్రామాలకు సీసీరోడ్లు, డ్రయినేజీలు, మౌలికసదుపాయాలు కల్పించామన్నారు.దశల వారీగా మండలంలోని అన్ని గ్రామాలకు మౌలిక వసతులు కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు ఎండి సలీం, మూడో వార్డు సభ్యులు ఆత్మూరు శేషు, నాగేశ్వర్‌రావు, మాసిపోయిన శ్రీను, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేట్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సూర్యాపేట జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు జిల్లా ఉపాధికల్పన కార్యాలయం ఆధ్వర్యంలో ప్రయివేట్ కంపెనీల ద్వారా మినీ జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎస్.మాధవరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సుకృతి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ ప్రయివేట్‌కంపెనీలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు 300 ఖాళీలు ఉన్నాయన్నారు.ఇందులో జీతం నెలకు రూ.12,000 ఇన్సెంటివేస్, టీఏ ఇస్తున్నామని తెలిపారు.ఈ పోస్టులకు ఎస్సెస్సీ నుండి డిగ్రీ వరకు చదివిన 18 నుండి 30 ఏండ్ల వయస్సు కలిగిన వారు అర్హులని పేర్కొన్నారు. అదేవిధంగా వీవింగ్స్ మ్యాన్‌పవర్ సొల్యూషన్స్‌లో వేరహౌస్ అసోసియేట్‌లో 19 ఖాళీలు ఉన్నాయన్నారు.ఇందులో జీతంనెలకు రూ.16,000 నుండి రూ.18,500 వరకు ఇన్సెంటివ్ ఇస్తామన్నారు.ఈ పోస్టులకు ఎస్ఎస్ సి నుండి పీ.జీ వరకు చదివిన 18 సం.. నుండి 28 సంవత్సరాల వరకు కలిగి ఉన్న స్త్రీ లు అర్హులు అని తెలిపారు. హెచ్1, హెచ్ఆర్. సొల్యూషన్స్‌లో కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ అండ్ రిటైల్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ 110 ఖాళీలు ఉన్నాన్నారు.ఈ పోస్టులకు జీతం రూ.14,000 నుండి రూ.16,000 వరకు ఇన్సెంటివ్ ఇస్తామన్నారు.ఈ పోస్టులకు 18 నుండి 25 ఏండ్లు కలిగి ఉన్న స్త్రీ, పురుషులు అర్హులని పేర్కొన్నారు.ఆసక్తి కలిగిన వారు ఈ నెల 24 శుక్రవారం ఉదయం 11గంటలకు ఒరిజనల్ సర్టిఫికెట్స్, జీరాక్స్‌కాపీ, ఒక పాస్‌ఫొటోతో జిల్లా ఉపాధికల్పన కార్యాలయం, రూమ్ నెం:23, ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కార్యాలయంలో హాజరుకావాలన్నారు.ఇతర వివరాలకు ఈ కింది ఫోన్‌నెంబర్లను సుకృతి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ హెచ్.ఆర్ మేనేజర్ 9573381973,వీవింగ్స్ మ్యాన్ పవర్ సొల్యూషన్స్ హెచ్ఆర్ మేనేజర్ 9848275443. హెచ్-1 హెచ్ఆర్ సొల్యూషన్స్ 9866716539 సంప్రదించాలని పేర్కొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ నెల 12 నుండి జనగామ జిల్లా పాలకుర్తి సీఐటీయూ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పాలడుగు భాస్కర్ నేతృత్వంలోని ఏడు బృందంలు చేస్తున్న పాదయాత్రకి మద్దతుగా సోమవారం సూర్యాపేట జిల్లాలోని కూడా కూడా నుంచి పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో 475 గ్రామ పంచయతీల్లో 1745 మంది కార్మికులు మల్టీపర్పస్ వర్కర్లుగా 2018 నుండి పని చేస్తున్నారని తెలిపారు.ఇటీవల కాలంలో కొన్ని గ్రామ పంచాయతీల జనాభా పెరిగిందని, అదనపు సిబ్బందిని పెట్టుకున్నారని తెలిపారు.గ్రామపంచాయతీల్లో పని చేసే సిబ్బంది సామాజికంగా వెనకబడిన తరగతులకు చెందిన ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలేనని పేర్కొన్నారు.కార్మికులకు అందజేస్తున్న రూ.8500తో పూట గడవని పరిస్థితి ఉందన్నారు.జీవో నెంబర్ 60 ప్రకారం పీఆర్సీ అమలు చేయాలన్నారు.అలాగే ప్రతినెలా వేతనాలు అకౌంట్‌లో జమ చేయాలని కోరారు. ఇప్పటికే మూడూ నెలల నుండి కొన్ని గ్రామపంచాయతీల సిబ్బందికి వేతనాలు అందడం లేదన్నారు.కనీసవేతనం నెలకు రూ.26000 ఇవ్వాలని, జీవో నెంబర్ 2/94ను రద్దు చేసి సిబ్బందిని పర్మినెంట్ చేయాలని కోరారు.జీవో నెంబర్ 60 ప్రకారం రూ.15600 వేతనం ఇవ్వాలని డిమాండ్ డిమాండ్ చేశారు.గ్రామ పంచాయతీ కార్మికుల రాష్ట్రసహాయ కార్యదర్శి సోమపంగు రాధాకృష్ణ మాట్లాడుతూ గ్రామ పంచయతీ కార్మికుల సమస్యల పరిష్కారము కొరకు జరుగుతున్నా పాదయాత్ర హైదరాబాద్ చేరుకుంటుందని, అదేరోజు మూకుమ్మడిగా వందలాది మంది ఈ నెల 28 ఛలో హైదరాబాద్‌కు తరలివచ్చి ఇందిరాపార్క్ వద్ద జరుగు మహాధర్నాలో పాల్గొనాలని కోరారు.అనంతరం జిల్లాలోని అన్నీ మండలాల గ్రామ పంచాయతీలలో పనిచేసే కార్మికులు సుమారు 200 మంది వల్లభాపురం నుండి పాదయాత్రగా బయల్దేరి కలెక్టరేట్ కార్యాలయం వరకు నడిచి ధర్నా నిర్వహించారు.కలెక్టర్ ఎస్.వెంకట్రావుకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ధర్నాకు ధనియాకుల శ్రీను అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు, గ్రామ పంచాయతీ నాయకులు సైదులు, చిమట నాగరాజు, సురేష్, వెంకన్న, భిక్షం,రాంబాబు, రామారావు, గుర్వమ్మ,నకిరేకంటి నర్సయ్య, సైదులు, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మామిడి సుందరయ్య, సాయికుమార్, బచ్చలకూర స్వరాజ్యం, మల్లెలవెంకన్న, సిద్ధు, విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచులు, వీఏఓలకు శిక్షణా ప్రారంభం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని అన్ని గ్రామా పంచాయతీల కార్యదర్శులు,సర్పంచులు, వీఏఓలు, క్షేత్రసహాయకులు, ఎస్‌బీఎంజీ పేస్టు స్వచ్ఛభారత్ మిషన్ ఫేస్ టు అంశంపై మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ ప్రారంభించారు. దీనిలో భాగంగా ఓడీఎఫ్,బయో డీగ్రేబుల్ వేస్ట్ మేనేజ్‌మెంట్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్,పీకల్ స్లడ్జ్ మేనేజ్‌మెంట్, గ్రేట్ వాటర్ మేనేజ్‌మెంట్, విలేజ్ శానిటేషన్ ప్లాన్ తదితర అంశాలపై శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శాంతకుమారి, మండల పంచాయతీ అధికారి మౌలానా,సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షుడు అంజిరెడ్డి,శిక్షకులు నూకల నరేందర్‌రెడ్డి, ఈసీ సందీప్, ఎంఐఎస్ హరి, ఏపీఓలు, టీఏలు పాల్గొన్నారు.





ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-చివ్వెంల

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులే ఉపాధ్యాయులుగా వారి విధులను నిర్వహిస్తూ స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.విద్యాశాఖ మంత్రిగా అశోక్, కలెక్టర్‌గా లోకేష్, డీఈఓగా సిద్ధు, ఎంఈఓ దివ్య, సర్పంచ్ అంజిబాబు, జెడ్పీ చైర్‌పర్సన్‌గా సాయిప్రసన్న, హెచ్ఎం స్పందన తమతమ పాత్రలు పోషించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కళారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల అభివృద్ధే సీఎంకేసీఆర్ లక్ష్యం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

గ్రామాల అభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.సోమవారం మండలంలో వివిధ గ్రామాలలో రూ. 1.65 కోట్లతో జరుగుతున్న పనులలో భాగంగా సీసీరోడ్లు, డ్రయినేజీ కాలువలు, దోసపహాడ్ పంచాయతీ భవన నిర్మాణాలకు సోమవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు.60 ఏండ్లలో పల్లెల్లో జరగని పనులతో ప్రతి పల్లెలో సీసీ రోడ్లు,డ్రయినేజీలు, స్ట్రీట్‌లైట్స్, ఓపెన్ జిమ్ములు, ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి, పల్లె ప్రకృతివనాలు, శ్మశానవాటికలు, నర్సరీలు, ఎన్నో రకాలుగా అభివృద్ధి చేశామన్నారు. మండలంలోని అనంతారం, పొట్లపహాడ్, అన్నారంబ్రిడ్జి, అన్నారం, నారాయణగూడెం, నాగులపహాడ్, దోసపహాడ్, అనాజిపురం గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం,జెడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య, మండలఅధ్యక్షులు దొంగరి యుగంధర్, పీఏసీఎస్ చైర్మెన్లు వెన్న సీతారాంరెడ్డి, జానకిరాంరెడ్డి, ఆర్డీవో రాజేంద్రకుమార్, ఇన్‌చార్జి తహసీల్దార్ పద్మ, అర్‌ఐ స్వప్న, కృష్ణారెడ్డి, ఎంపీటీసీలు రేవతిపరంధాములు, మేకపోతుల సైదమ్మ, సర్పంచులు బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, రామినేని పుష్పకృష్ణయ్య, రమణదేవయ్య, ధనియాకుల కోటమ్మసత్యనారాయణ, రాయిలి లక్ష్మీ శ్రీనివాస్, మండలి మల్లయ్య, దొంగరి సుధాకర్, చెన్ను శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దాచేపల్లి భరత్ పాల్గొన్నారు.

పాటల వీడియో సీడిని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై పాడిన పాటల వీడియో సీడిని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సోమవారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ బుడిగం నరేష్‌కుమార్, జిల్లా ప్రెస్‌క్లబ్ కోశాధికారి సీనియర్ జర్నలిస్ట్ పడిశాల రఘు, బీఆర్ఎస్ జిల్లా యూత్ ప్రధానకార్యదర్శి బెజవాడ శ్రవణ్‌కుమార్, తుమ్మలపల్లి భాస్కర్, నాయకులు కాటంరెడ్డి ప్రసాద్‌రెడ్డి, ఉపేందర్, ముస్తఫా, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



భారతదేశం విభిన్న సంస్కృతులకు నిలయం

- ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్

నవతెలంగాణ-తుంగతుర్తి

భారతదేశం విభిన్న సంస్కృతులకు నిలయమని,అన్ని మతాల సంస్కృతి, సాంప్రదాయాలను ఆదరించి సోదరభావంతో కలిసిమెలిసి జీవించే ప్రజలు భారతీయులని ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్ అన్నారు.సోమవారం మండలకేంద్రంలో నూతనంగా నిర్మించిన న్యూహోప్ ప్రెస్బిటేరియన్ చర్చిని ఆయన ప్రారంభించడంతో పాటు సీఎస్ఐ చర్చి 18వ మందిర ప్రతిష్ఠ ఆరాధన కార్యక్రమానికి హాజరయ్యారు.చర్చిలో ప్రత్యేకప్రార్థనలు నిర్వహించి కేక్ కట్ చేసి పిల్లలకు పంచిపెట్టారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్న మతాలు, కులాలు, సంస్కృతులకు నిలయమైన భారతదేశంలో ప్రజలందరూ పరమతసహనం పాటిస్తూ జీవనం సాగించడం దేశం యొక్క గొప్పతనాన్ని తెలియజేస్తోందన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని ప్రజలందరూ తమ తమ పండుగలను ఆనందంగా నిర్వహించుకోవాలని కేసీఆర్ బతుకమ్మ చీరలు, రంజాన్‌తోఫా,క్రిస్మస్ కానుకలు పంపిణీ చేయడం ప్రారంభించారన్నారు.మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.అనంతరం శ్రీ పట్టాభి రామచంద్రస్వామి ఆలయ ఆవరణంలో నూతనంగా నిర్మిస్తున్న స్వామి వారి కల్యాణమండపాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ సైదులు,వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్,బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు తాటికొండ సీతయ్య,జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, పులుసు యాదగిరిగౌడ్,ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు,ఎంపీటీసీ సృజన పరమేష్,మాజీ వైస్‌ఎంపీపీ దొంగరి శ్రీనివాస్,గోపగాని రమేశ్‌గౌడ్,ముత్యాల వెంకటేశ్వర్లు,మట్టపల్లి వెంకట్,తడకమల్ల రవికుమార్, మల్లెపాక వెంకన్న, చర్చి పాస్టర్లు యాకోబు, బిషప్ దాసంజయరాజు, ప్రభాకర్, ప్రకాష్, పాస్టర్ చంద్రశేఖర్, సామ్సన్, మిట్టగడుపుల పురుషోత్తం,దీప్లా నాయక్,తునికి లక్ష్మమ్మ,మద్దెల మహేష్,కిరణ్, వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపిటిసిలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జాతరలు సంస్కృతీ సంప్రదాయాలకు మారుపేరు

నవతెలంగాణ-కోదాడరూరల్

జాతరలు సంస్కృతీ సంప్రదాయాలకు మారుపేరని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భద్రకాళి సమేత వీరభద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు,కాపుగల్లు సర్పంచ్ కాసాని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలను ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు.అనంతరం మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన కబడ్డీపోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను సర్పంచ్ కాసాని వెంకటేశ్వర్లు, దొంతగాని అప్పారావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతా కవితరాధారెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బాలెబోయిన పాపారావు, బీఆర్ఎస్ నాయకులు గంట శ్రీనివాసరావు, కాటంరెడ్డి ప్రసాద్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తల కుటుంబాలకు అండగా బీఆర్ఎస్

నవతెలంగాణ-తుంగతుర్తి

కార్యకర్తల కుటుంబాలకు అండగా బీఆర్ఎస్ ఉంటుందని ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్ అన్నారు.ఇటీవల గుండెకు స్టంట్ వేయించుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న సంగెం గ్రామసర్పంచ్ ఏశమల్ల సుశీల భర్త సామేల్‌ను సోమవారం పరామర్శించి మాట్లాడారు.ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కుటుంబసభ్యులుగా చూసుకోవడమే కాకుండా,ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటామని భరోసా ఇచ్చారు.సీఎం కేసీఆర్ పరిపాలనలో గ్రామాల రూపురేఖలు మారిపో యాయన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలఅధ్యక్షులు తాటికొండ సీతయ్య,ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, పులుసు యాదగిరిగౌడ్, గుండగాని రాములుగౌడ్, మల్యాల రాములు, జటంగిరవి, మల్లయ్య పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పాలనలో మారని సామాన్యుని బతుకులు

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్, అతని తొత్తు మంత్రి జగదీశ్‌రెడ్డి బాగుపడ్డారే తప్ప సామాన్యుడి బతుకులు మారలేదని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి ఆరోపించారు.సోమవారం మండలంలోని నెమ్మికల్ గ్రామంలో 12వ రోజు పాదయాత్రకు హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.9 ఏండ్ల పాలనలో మంత్రి జగదీశ్‌రెడ్డి ఏనాడైనా రేషన్‌కార్డులు, పెన్షన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ప్రజలకు అందుతున్నాయా అని మీ ఊరికి వచ్చి చూశాడా అని ప్రశ్నించారు.మీ సమస్యలు పూర్తిగా పరిష్కరించకపోతే, బీఆర్ ఎస్ ప్రభుత్వాన్ని, నాయకులను కట్టకట్టి నెమ్మికల్ చౌటచెరువులో వేద్దామన్నారు.నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పక్షాన పాదయాత్ర చేస్తున్నానని, తనను ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీహెచ్.గోపాల్‌రెడ్డి, స్వామినాయుడు, కౌన్సిలర్ షఫీఉల్లా, దండా అరవింద్‌రెడ్డి, మల్సూర్,మధుసూదన్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి, లింగయ్య, మర్ల కర్నాకర్‌రెడ్డి, ఎస్‌కె.సైదులు, లక్ష్మీనర్సు, చంద్రయ్య, షఫీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ దోపిడీని ప్రశ్నించని కాంగ్రెస్

నవతెలంగాణ-తిరుమలగిరి

బీఆర్ఎస్ దోపిడీని కాంగ్రెస్ ప్రశ్నించలేకపోతుందని బహుజన సమాజ్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు చింతకుంట్ల చింతయ్య అన్నారు.సోమవారం ఆయన పట్టణంలో విలేకర్లతో మాట్లాడారు.తుంగతుర్తిలో ప్రతిపక్షం గొంతు కోసిన కాంగ్రెస్ 8 ఏండ్ల నుండి నిర్విరామంగా అన్ని నిబంధనలు ఉల్లఘించి వేల లారీలతో ఈ ప్రాంతం నుండి ఇసుకను తరలిస్తున్నా కాంగ్రెస్ నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహ రిస్తుందన్నారు.నియోజకవర్గంలో జరుగుతున్న ఇసుక దోపిడీలో, భూదందాలలో వాటాలు తీసుకుంటున్నారన్నది బహిరంగా రహస్యమన్నారు. సబ్బండ వర్గాల అస్తిత్వాలను, హక్కులను కాపాడడానికి ఈ ప్రాంత ప్రజల గొంతుక వినిపించ డానికి ఏనుగు పైన ఒక సింహం రాబోతున్నదన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎర్రరాంబాబు పాల్గొన్నారు.

'పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన'

నవతెలంగాణ- ఆలేరు రూరల్

కాంగ్రెస్ చేపట్టిన పాదయాత్రకు జనాల నుంచి మంచి స్పందన వస్తుందని అధికార పార్టీని ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు తెలిపారు. ఆలేరు నియోజకవర్గం ఇన్‌చార్జి బీర్ల అయిలయ్య ఆధ్వర్యంలో గంధమాల నుండి పాదయాత్ర నిర్వహించగా సోమవారం ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుమూల గ్రామాలు ఇంకా అభివృద్ధికి నోచుకోలేదన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఊటుకూరు సురేష్, గాజుల దశరథ, జలక ,నరేందర్ ,అజయ్ ,రమేష్, జాంగిర్ ,సంతోష్, సాయి ,ప్రవీణ్ ,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

22 నుండి 28వరకు గొర్రెలు,మేకలకు నట్టల నివారణా మందులు

నవతెలంగాణ - భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలోని మొత్తం ఆరు లక్షల గొర్రెలకు,లక్ష మేకలకు ఈ నెల 22 వ తేదీ నుండి 28 వ తేదీ వరకు సాముహికంగా నట్టల నివారణా మందులు తాగించడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా పశు వైద్య ,పశు సంవర్ధక అధికారి డా. వి. కృష్ణ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లాలోని 17 మండలాల లోని మొత్తం 122 మంది సిబ్బంది 50 జట్లుగా ఏర్పడి ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

కరెంట్ కోతలతో ఎండుతున్న వరిచేలు

- ఆందోళనలో రైతన్నలు

నవతెలంగాణ -ఆలేరురూరల్

వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం 6 గంటలే అమలవుతోంది. రాత్రి సమయంలో 3 గంటలు, ఉదయం సమయంలో 3 గంటలు వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. కరెంటు కోతల కారణంగా నిరందక వరిచేలు ఎండిపోతున్నాయి.



ఆలేరు మండలలో గతేడాది 5050.20 ఎకరాల సాగు చేస్తే ఈ ఏడాది ఖరీఫ్, రబీసాగు కలుపుకొని 1052.15 ఎకరాల సాగు చేశారు. గతేడాదికంటే సాగు పెరగడంతో కరెంట్ వినయోగం కూడా పెరిగింది. మండలంలో ఈ యాసంగిలో 5వేల ఎకరాల్లో సాగుచేశారు. వరి పొట్ట దశలో ఉంది నీరు పుష్కలంగా ఉండాలి. పంటలు చేతికొస్తున్న సమయంలో నీటి అవసరం ఎక్కువగా ఉంటుంది. దీంతో బోర్లు నిరంతరం నడుస్తున్నాయి. ఈ క్రమంలో విద్యుత్ వినియోగం భారీగా పెరిగింది. ఈ నేపథ్యంలో విద్యుత్ అధికారులు ఈ నెల మొదటి వారం నుండి విద్యుత్ కోతలు అమలు చేస్తున్నారు. మండలంలోని శర్బనాపురం, కొల్లూరు ,మంతపురి, గొలనుకొండ, శ్రీనివాసపురం, గుండ్ల గూడెం, పలు గ్రామాలలో పలుచోట్ల చిరు పొట్ట దశలో ఉన్న వరి పొలాలు ఎండిపోతున్నాయి.మండలంలోని కొలనుపాక ,శారాజీపేట, పటేల్ గూడెం, గొలనుకొండ సబ్ స్టేషన్‌లో వివరాలు అడగగా పై నుండి చెప్పినట్టుగా అమలు చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు. ఇస్తున్నారు. ఇకనుంచైనా పూర్తిస్థాయిలో కరెంటు ఇవ్వకపోతే వరితో పాటు ఆరుతడి పంటలు సైతం ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఒక్కొక్క సబ్ స్టేషన్లో ఒక్కొక్క విధంగా

ఆలేరు మండలంలోని కొలనుపాక లో పెద్ద సబ్ స్టేషన్ ఉండగా దాని కింద కొలనుపాక, పటేల్ గూడెం, శారాజిపేట ,గొలనుకొండ, ఆలేరులో రెండు సబ్ స్టేషన్లు ఉన్నాయి. మండలంలోని అంతట ఒకే సమయంలో కరెంటు ఇవ్వడంతో లైన్ లో ట్రిప్పు అవుతుండగా సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. సమస్యను నివారించేందుకు ఒక్కొక్క సబ్ స్టేషన్ నుండి ఒక్కొక్క ప్రాంతానికి ఒక్కొక్క సమయం పాటిస్తున్నారు.

ఎండలు ముదిరితే కష్టమే.

సుధగాని సత్త రాజయ్య, శర్బనాపురం రైతు



8 ఎకరాల్లో వరి నాటు వేశాను. ఉదయం 11 గంటలకు వచ్చి మధ్యాహ్నం 3 గంటలకు పోతుంది. రాత్రి 11 గంటలకు వచ్చి ఒంటిగంట వరకు త్రీ పేజ్ కరంట్ ఇస్తున్నారు. పగలు ఏదైనా సమయంలో త్రీ పేజ్ కరెంటు సరఫరా నిలిచిపోతే తిరిగి ఇవ్వడం లేదు. ఎండలు ముదిరితే పంటలు ఎండిపోయే ప్రమాదం ఉంది.

త్రీ పేజ్ కోసం పడిగాపులు కాస్తున్న

సిరిగిరి ఐలమ్మ రైతు



ఉదయం ఆరు గంటల సమయంలో త్రీ పేజ్ కరెంటు ఇవ్వడం లేదు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో కూడా తెలియని పరిస్థితి ఉంది. రాత్రి సమయంలో అయితే కరెంటే వస్తదేమో అని పడిగాపులు కాస్తున్న ఒకరోజు 11 గంటలకు ఇస్తే మరుసటి రోజు రెండు గంటలకు వస్తుంది సమయం అనేది పాటించడం లేదు. ఉదయం అయితే బాయి మోటర్ పెట్టడానికి పడిగాపులు కాస్తున్న.

పొలం ఎండుతుంది

బండ శ్రీనివాసు పటేల్ గుడం రైతు



నాకున్న మూడు ఎకరాలలో వరి సాగు చేశాను. ఈ నెల మొదటి వారం నుండి విద్యుత్ సరఫరా సరిపడు లేకపోవడంతో పొలం ఎండిపోయే పరిస్థితి ఉంది. ఇప్పటికైనా కనీసం 12 నుండి 14 గంటల కరెంటు ఇచ్చినట్లయితే వరి పంట ఎండిపోదు.

గంట ముందు మెసేజ్ పెడుతున్నారు

మండల ఇన్‌చార్జి విద్యుత్ శాఖ అధికారి శ్రీనివాస్

త్రీ పేజ్ కరెంటు ఎప్పుడు వస్తదని పై అధికారులకు అడిగినట్లయితే ఒక గంట ముందు మెసేజ్ పెడుతున్న చూసుకో అంటున్నారు. ఎప్పుడు వస్తుందో సరిగ్గా సమయం చెప్పలేను ముందు ముందు ఇలాంటి కరెంటు సమస్యలు ఉంటాయి. ఎందుకు అంటే కరెంటు కోత ఉన్నది కాబట్టి బోర్లు ఆన్ చేసి ఆఫ్ చేసుకోవాలి. ఆటోమేటిక్ స్టార్టర్ తీసివేయాలి. నీటిని ఆదా చేసుకోవాలి. కరెంటును కూడా ఎక్కువగా వాడకూడదు.



జీపీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్

నవతెలంగాణ- భూదాన్‌పోచంపల్లి



రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులకు నాలుగువేల వేతనం ఇవ్వడం సిగ్గుచేటు ఆరకొర జీతాలతో కుటుంబాలను ఎలా నెట్టుకొస్తారని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఒకవైపు పల్లె ప్రకృతి వనాల శుభ్రత మరోవైపు మోరీల సఫాయి వంటి పనులన్నీ పంచాయతీ కార్మికుల వల్లే సాధ్యమేనా అని ప్రశ్నించారు. గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సీఐటీయూ ఆధ్వర్యంలో జరుగుతున్న పాదయాత్ర సోమవారం మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలో కొనసాగింది. ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్ 200 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్సార్ పార్టీ షర్మిల కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సంజయ్ చేసే పాదయాత్రలు అధికారం కోసం ఎమ్మెల్యేల సీట్ల కోసం ప్రజల కోసం కాదు కార్మికుల కోసం కాదు సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర కార్మికుల ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతున్నాం అధికారం కోసం కాదన్నారు. మున్సిపల్ కార్మికులకు ఇచ్చే విధంగానే గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండు పర్యాయాలు ఎన్నికల మేనిఫెస్టోలో అవుట్‌సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేస్తానని టీఆర్ఎస్ హామీ ఇచ్చి విస్మరించిందన్నారు. కరోనా సమయంలో చనిపోయిన కార్మికుల కుటుంబాల్లో ఒక్కరికి ఉద్యోగం ఎక్స్గేసియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఏడాది దుస్తులతో పాటు మాస్కులు బ్లౌజులు తోవుడు బండ్లు అందించాలన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి కారోబార్ బిల్లు కలెక్టర్ ప్రత్యేక హోదా కల్పించాలని కోరారు. మేజర్ గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలలుగా చిన్న గ్రామపంచాయతీ కార్మికులకు ఏడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో వారి కుటుంబాలు గడవడం కష్టంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే నిధులు విడుదల చేసి వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాదయాత్రలో గ్రామపంచాయతీ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైల గణపతి రెడ్డి రాష్ట్ర కార్యదర్శులు వినోద్ కుమార్ ,మహేష్, పాదయాత్ర బృందం సభ్యులు సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సుధాకర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కల్లూరి మల్లేశం కోమటిరెడ్డి చంద్రారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు దాసరి పాండు, గూడూరు అంజిరెడ్డి పగిల లింగారెడ్డి మంచాల మధు ,గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

యువత పెడదారి పట్టొద్దు

- డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి



నవతెలంగాణ -ఆలేరురూరల్

యువత పెడదారిన పట్టకుండా ఉండి లక్ష్యవైపు మొగ్గు చూపాలని డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పటేల్ గూడెం గ్రామంలో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శివాజీ విగ్రహావిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మహేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ శివాజీ ఇచ్చిన ఆశయాలను ఆచరించినట్లయితే విగ్రహ ఆవిష్కరణకు పరిష్కారం దొరుకుతుందన్నారు. ఆ మహానుభావులు ఇచ్చినటువంటి సందేశాలను యూత్ ఆదేశాలను తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పులగం పద్మ యాదిరెడ్డి ,ఉపసర్పంచ్ బంద్రు లక్ష్మి, మాజీ ఎంపిటిసి పి కృ శ్రీనివాస్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు వెంటిక మధు, పిఎసిఎస్ డైరెక్టర్ గవ్వల నరసింహులు, పార్టీ మండల నాయకులు బంద్రు జహంగీర్ ,యూత్ నాయకులు గణేశ్, శంకర్, వినోద్ ,రాజు ,సాయికుమార్, బాలరాజు ,ఐలయ్య, రమేషు ,గణేషు తదితరులు పాల్గొన్నారు.



పటేల్ గూడెంలో ఇంటింటికి సీపీఐ(ఎం)

నవతెలంగాణ- ఆలేరురూరల్

ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇంటింటి కార్యక్రమం నిర్వహించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు ,మండల కార్యదర్శి దుపటి వెంకటేష్ ,మండల కార్యదర్శి వర్గ సభ్యులు పిక్క గణేష్ ,నల్ల మాస తులసయ్య, బొమ్మ కంటి లక్ష్మీనారాయణ ,కొండం సుధాకర్, బండ శ్రీనివాస్, గ్యార భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పట్టా పాసు బుక్కులు ఇప్పించాలని వినతి

నవతెలంగాణ -రామన్నపేట

మండలంలోని కక్కిరేణి గ్రామంలో 1964న నాలుగు ఎకరాల భూమిని శ్రీ మార్కెండేయ స్వామి ఆలయ నిర్వహణ కోసం మా పూర్వీకులు కొనుగోలు చేసి రెండు రూపాయల బాండ్ పై సాదా బైనామా చేసుకున్నారని, ఆ భూమిపై తమకు పట్టా పాస్ పుస్తకాలు ఇప్పించాలని కోరుతూ కక్కిరేణి గ్రామానికి చెందిన పద్మశాలి కులస్తులు సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో పద్మశాలి నాయకులు కొనం యాదగిరి, మిర్యా ల జానయ్య, పాపని నరసింహ ,చేనేత ఐక్యవేదిక రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు రాపోలు రాజశేఖర్, మీడియా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరుగు వెంకటేష్, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ యాదగిరి, ప్రధాన కార్యదర్శి కైరం కొండ నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

నవతెలంగాణ - భువనగిరి



ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 24 ఫిర్యాదులను ఆమె ప్రజల నుండి స్వీకరించారు. రెవిన్యూ శాఖ 20, మున్సిపల్ శాఖ, వైద్య శాఖ, ఉపాధి కల్పన శాఖ, మిషన్ భగీరథ శాఖ ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. సంబంధిత అధికారులు వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అడినషల్ కలెక్టరు డి.శ్రీనివాసరెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం. నాగేశ్వరాచారి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

భువనగిరికి చేరుకున్న అఖండ జ్యోతి

నవతెలంగాణ - భువనగిరి



శ్రీలక్ష్మీ నరసింహ స్వామి యాదగిరిగుట్ట వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా 29వ అఖండ జ్యోతి రథయాత్ర సోమవారం భువనగిరికి చేరుకుంది. అఖండ జ్యోతి రథయాత్ర చైర్మెన్‌సద్ది వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జ్యోతి రథయాత్ర ను స్థానిక హౌసింగ్ బోర్డు వద ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డా. ఎంపల్ల బుచ్చిరెడ్డి టిజీఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు మందడి ఉపేందర్ రెడ్డి, జ్యోతి యాత్ర ఆర్గనైజర్ ఆబోతుల గండేశ్వరరావు, అఖండ జ్యోతి భువనగిరిపట్టణ కార్యదర్శి గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి, సహాయ కార్యదర్శి పక్కీర్ కొండల్ రెడ్డి, కోశాధికారి నేమురి అశోక్ కుమార్, రోటరీ క్లబ్ భువనగిరి అధ్యక్షులు బండారు శ్రీనివాసరావు, వైఎల్ఎన్ఎస్ చైర్మెన్ మందడి వెంకట్ రెడ్డి, దీకొండ వెంకటేష్,, బండారు జయశ్రీ, విన్నర్ వీల్ అధ్యక్ష కార్యదర్శులు ఇటిక్యాల లావణ్య, గడ్డం జ్యోతి, కరిపే నర్సింగరావు, మంచాల ప్రభాకర్, నాగేశ్వర్ రావు పాల్గొన్నారు.

ఐఎఫ్‌టీయూ జిల్లా మహాసభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ- ఆలేరురూరల్

భారత కార్మిక సంఘాల సమైక్య జిల్లా మహాసభ ఈ నెల21న ఆలేరులో జరుగుతుందని కావున కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఐఎఫ్ టీయూ జిల్లా కార్యదర్శి గడ్డం నాగరాజు సోమవారం ఒక ప్రకటనలో కోరారు .కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ కార్మిక హక్కులను కాలరాస్తుందని విమర్శించారు కార్మిక హక్కుల కోసం నిరంతరం కార్మికుల పక్షాన పోరాడుతుందని తెలిపారు

బ్రహోత్సవాల ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలి

- కలెక్టర్ సత్పతి పమేలా


నవతెలంగాణ - భువనగిరి



యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహోత్సవాలలో భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం కాన్ఫరెన్స్ హాలులో డిప్యూటీ పోలీసు కమిషనర్ రాజేశ్ చంద్ర, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ డి.శ్రీనివాసరెడ్డి, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి భూపాల్ రెడ్డి, సంబంధిత అధికారులతో రేపటి నుండి ప్రారంభమయ్యే శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, బందోబస్తు చర్యలను ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యాదాద్రి దేవస్థానం పునర్నిర్మాణం తరువాత జరిగే మొదటి బ్రహ్మోత్సవాలు కాబట్టి, రేపు 21 వ తేదీ నుండి మార్చి 3 వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాలలో విచ్చేసే భక్తులకు, ప్రముఖులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా 27వ తేదీన స్వామివారి ఎదుర్కోలు ఉత్సవం, 28వ తేదీన తిరు కళ్యాణ మహోత్సవం, మార్చి ఒకటవ తేదీన దివ్య విమాన రథోత్సవ కార్యక్రమాలలో భక్తజన రద్దీ ఎక్కువగా ఉంటుందని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కొండ పైన, క్రింద పారిశుద్య చర్యలు పక్కాగా నిర్వహించాలని, ఎక్కడా చెత్త కనబడకుండా నిర్విరామంగా సిబ్బందితో చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట పారిశు ద్య సిబ్బందిని అదనంగా నియమించాలని, తాగునీటి వసతి కేంద్రాలు ఎక్కువ కల్పించాలని, నిర్విరామంగా తాగునీరు పంపింగ్ చేపట్టాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, అగ్నిమాపక వాహనాలు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని, భక్తులకు తగిన విధంగా ఆర్టీసి బస్సులను ఏర్పాటు చేయాలని, రద్దీ ఉన్న ప్రాంతాలలో అదనపు బస్సుల సౌకర్యం కల్పించాలని, వివిధ ప్రాంతాలలో మెడికల్ ఫస్ట్ ఎయిడ్ స్టాల్స్ ఏర్పాటు చేయాలని, 104, 108 వాహనాలను అందుబాటులో వుంచాలని, అలాగే వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్స్, మందులు, వైద్య సిబ్బందితో సిద్ధంగా వుండాలని ఆదేశించారు.డిప్యూటీ పోలీసు కమిషన్ రాజేష్ చంద్ర మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు, ప్రముఖులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో యాదాద్రి దేవస్థానం పరిధి ఏసిపి చంద్రయ్య, యాదాద్రి దేవస్థానం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ భాస్కర్, జిల్లా వైద్యాధికారి మల్లికార్జునరావు రోడ్లు భవనాలు ఎక్సీరియన్స్ శంకరయ్య ఇంజనీర్, జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి, ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ , కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం. నాగేశ్వరరావు చారి యాదగిరిగుట్ట మున్సిపల్ కమిషనర్ శ్రవణ్ కుమార్ రెడ్డి, యాదగిరిగుట్ట తహసిల్దార్ రాము నాయక్, ట్రాఫిక్ సిఐ శివశంకర్, సీఐ సైదులు, అధికారులు పాల్గొన్నారు.

అక్రమ వసూళ్లపై సీఐకి ఫిర్యాదు

నవతెలంగాణ -చౌటుప్పల్ రూరల్



ఎమ్మార్పీఎస్ పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై చట్టరీత చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు చౌటుప్పల్ సీఐ మల్లికార్జున్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్ జిల్లా నాయకులు బోయ దేవేందర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకై మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమం చేస్తుందని గుర్తు చేశారు. అనేక సామాజిక అంశాలపై ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ పేరుతో ఉద్యమానికి సంబంధం లేని వ్యక్తులు అక్రమ వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి చెడ్డ పేరు తెస్తూ, ఉద్యమాన్ని బలహీన పరుస్తున్న అక్రమ వసూలు దారులపై పోలీసులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో చౌటుప్పల్ మున్సిపల్ కౌన్సిలర్ బండమీది మల్లేశం, నాయకులు ఎర్ర ఉషయ్య ఊదరి శ్రీనివాస్, బద్రి గాలయ్య, ఊదరి నరసింహ, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ బోయ లింగస్వామి తదితరులు ఉన్నారు.

భవిత కళాశాల యాజమాన్య పై చర్యలు తీసుకోవాలని ధర్నా

నతెలంగాణ-మోత్కూర్

విద్యార్థులకు సరైన వసతులు కల్పించకుండా వారి జీవితాలతో చెలగాటమాడుతున్న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని భవిత జూనియర్ కళాశాల యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. విద్యార్థుల ప్రమాదానికి కారణమైన భవిత జూనియర్ కళాశాల పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం మోత్కూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అన్నెపు వెంకట్, పులకరపు మల్లేశం, బండారి రవి, శ్రీశైలం, అండాలు పాల్గొన్నారు.

పరిశ్రమల దుర్వాసనతో అనారోగ్యం బారిన ప్రజలు

నవతెలంగాణ -బొమ్మలరామారం

మండల వ్యాప్తంగా పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్యంతో ప్రజల ఆరోగ్యాలు దెబ్బతిని అనారోగ్యాల బారిన పడుతున్నారని, చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలో తహసీల్దార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ర్యాకల శ్రీశైలం మాట్లాడుతూ.. కాలుష్యంపై అనేకసార్లు వినతిపత్రాలు ఇచ్చిన్నా స్పందించడం లేదన్నారు. పరిశ్రమలు వెదజల్లే దుర్వాసన వల్ల ప్రజలకు కిడ్నీ సంబంధిత, గుండె సంబంధిత రోగాలు వచ్చి అనారోగ్యాల బారిన పడి మధ్యంతరంగానే ఊపిరి విడవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మచారి ,మైలారం లక్ష్మయ్య, నాగరాజు, సీతారాం, ముక్కల పున్నమ్మ నరసమ్మ ఉప్పలయ్య, కేసారం యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.



పన్నులు చెల్లించకపోతే వాహనాలు సీజ్

- జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారి సురేందర్ రెడ్డి

నవతెలంగాణ -భువనగిరి రూరల్



వాహనదారులు రవాణా శాఖకు చెల్లించాల్సిన పన్నులు చెల్లించకుంటే వాహనాలను సీజ్ చేస్తామని జిల్లా రవాణా శాఖ అధికారి యాదాద్రి భువనగిరి యాస సురేందర్ రెడ్డి సూచించారు. సోమవారం వాహనదారులతో ఫైన్ వసూలు చేశారు.జిల్లాలో ఉన్న అన్ని మండలాలకు స్పెషల్ టీమ్స్ రాబోతున్న కారణంగా అందరూ సకాలంలో పన్నులు చెల్లించగలరని లేనియెడల వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.ఒకవేళ పట్టుబడితే 200శాతం జరిమానా , అధిక అపరాధ రుసుము తో 300శాతం కట్టాల్సి వస్తుందనీ హెచ్చరించారు. రవాణా శాఖ యాదాద్రి జిల్లాలో సరైన సమయంలో పన్నులు కట్టని వాహనములు 6859 ఉన్నాయని, నిర్దేశించిన పన్నులను సకాలంలో చెల్లించాలని సూచించారు. తనిఖీలలో పట్టుబడితే అత్యధికంగా జరిమానాలు విధిస్తామన్నారు. ఇందులో భాగంగా కాంట్రాక్ట్ క్యారేజీ లు మ్యాక్సీ క్యాబ్ లు గూడ్స్ వాహనాలను, ట్రాక్టర్లు ట్రైలర్లు, దళిత బంధు వాహనములు , గ్రామపంచాయతీ సంబంధించిన ట్రాక్టర్ ట్రైలర్లు, ట్యాంకర్లు మొదలగు వాహనములు అన్నియు త్వరితగతిన చెల్లించాలని కోరారు.

వర్మీ కంపోస్ట్ తయారీపై శిక్షణ

నవతెలంగాణ -భువనగిరిరూరల్



ఉపాధి హామీ చట్టం కింద 2018-19 ఆర్థిక సంవత్సరంలో 100 రోజులు పూర్తిచేసిన కుటుంబాలు వర్మీ కంపోస్ట్ ఎరువు, నర్సరీ లైబ్రరీ నైపుణ్య శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఆర్డీఓ పీడీ ఉపేందర్ రెడ్డి, ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీసుబ్బురు బీరు మల్లయ్య మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జీవన ఉపాధిని ఆదాయ మార్గాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఉన్నతి ప్రాజెక్టులో భాగంగా శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డిఓ నాగిరెడ్డి, డిప్యూటీ సి ఈ ఓ శ్రీనివాసరావు, ఎంపీడీవో గుత్తా నరేందర్ రెడ్డి, కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి శాస్త్రవేత్త నరేష్, డిపిఎం రాజు, ఏపీవో బాలస్వామి, జేఆర్పీలు పాల్గొన్నారు.



సూర్యాపేటలో...

సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి



నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో జరిగే ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని తాసిల్దార్ జమీరుద్దీన్ ఎంపీడీవో ఇందిరా సూచించారు సోమవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ప్రతివారం శాఖల అధికారులు ఉదయం 10:30 నుండి అందుబాటులో ఉంటారని సంబంధిత అధికారులు అధికారుల దృష్టికి సమస్యలను తెస్తే సత్వరమే విచారణ చేపట్టి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని తెలిపారు అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు బిక్కుమల్ల గ్రామానికి చెందిన పాష తమ ఇంటికి వెళ్లడానికి దారి లేకుండా నలువైపులా ఇంటి నిర్మాణం చేపట్టారని సంబంధిత అధికారులు స్పందించి తమకు దారిని కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

వర్కింగ్ జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలివ్వాలి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా కొనసాగుతున్న వర్కింగ్‌లో ఉన్న జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని లేదా ప్రత్యేక ఇండ్లు నిర్మించి ఇవ్వాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎటువంటి వేతనాలు లాభాపేక్ష ఆశించకుండా నిస్వార్థంగా జర్నలిస్టు వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కర్ని ప్రభుత్వం గుర్తించి హైదరాబాద్,సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపాలిటీలో, ఖమ్మం పట్టణ జర్నలిస్టులకు ఇస్తున్న విధంగానే రాష్ట్రవ్యాప్తంగా వర్కింగ్ లో ఉన్న ప్రతి జర్నలిస్టుకు ఇండ్లస్థలాలు ఇవ్వాలని కోరారు.అదేవిధంగా ప్రతి జిల్లా, నియోజకవర్గ,మండలాల కేంద్రాల్లో జర్నలిస్ట్ భవన్ ప్రెస్‌క్లబ్‌లు ఏర్పాటు చేయాలని కోరారు.వారి కుటుంబాల సంక్షేమం కోసం ప్రభుత్వం హెల్త్‌కార్డులు, పోలీస్ భరోసా కార్డులు ప్రత్యేకంగా అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామచంద్రరాజు, జర్నలిస్టులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి: ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు కొనసాగుతున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టు హెచ్ 143 సంఘం బాధ్యులు మండలకేంద్రంలో తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ 8 ఏండ్లుగా మండలకేంద్రంలోని పలు ప్రభుత్వ భూములను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ప్రభుత్వ భవనాలకు ఉపయోగించారని ఆరోపించారు.ప్రస్తుతం. మండలకేంద్రంలోని సర్వే నెంబర్ 780 లో గల సుమారు రెండెకరాల ప్రభుత్వ భూమిని, రెవెన్యూ అధికారులతో సర్వే చేయించి, మండలంలో వివిధ పత్రిక,చానళ్లలో పని చేస్తున్న సుమారు 30 మంది జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు మంజూరు చేయాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో సీనియర్ జర్నలిస్టులు ఓరుగంటి శ్రీనివాస్, ఎండి మజీద్, ఓరుగంటిసుభాష్, ఎల్లయ్య, సైదులు, బూర్గుల నాగేందర్,రవీందర్‌రెడ్డి, దస్తగిరి ఉన్నారు.

రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి

నవతెలంగాణ-నలగొండరూరల్

రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అనే నినాదంతో సోమవారం సమస్త నారాయణపురం మండలం పుట్టపాక గ్రామానికి చెందిన పెట్టి రామచంద్రం స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. ప్రతినిత్యం ప్రసార మాధ్యమాలలో ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియాలో రక్తం దొరకక వ్యాధిగ్రస్తులు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న రామచంద్రం సొంత గ్రామంలోనే ఎంతోమంది రక్తదాతలను ప్రోత్సహిస్తూ ప్రతి సంవత్సరం రక్తదానం చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా రెడ్ క్రాస్ చైర్మెన్ గోలి అమరేందర్‌రెడ్డి తన చాంబర్‌లో ఆ యువకుడి వివరాలు తెలుసుకొని జేఆర్‌సీ కోఆర్డినేటర్ మందడి నర్సిరెడ్డి, జిల్లా రెడ్‌క్రాస్ యూత్ కోఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి యువకుడిని అభినందించారు.

'అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా'

నవతెలంగాణ-దేవరకొండ

అనుమతులు లేకుండా కొంతమంది అధికార పార్టీ నాయకులు ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారని తాటి కోల్, సర్పంచ్ల సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జూలూరు ధనలక్ష్మి బాల నారాయణగౌడ్ అన్నారు. సోమవారం స్థానిక ఐబీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తాటి కోల్ వాగు నుంచి ఇసుక రవాణాకు జిల్లా కలెక్టర్ ఇచ్చిన అనుమతులకు తాము వ్యతిరేకం కాదని, జిల్లా అధికారులు 40 ట్రాక్టర్ల ఇసుక రవాణాకు అనుమతులు ఇస్తే స్థానిక జెడ్పీటీసీ భర్త 200 ట్రాక్టర్ల ఇసుకను అక్రమంగా రవాణా చేశారని ఆరోపించారు. అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్నందుకు బట్టలు చించుకొని తనపై వ్యక్తిగత దూషణలకు దిగుతూ తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. దొంగ చాటుగా, అర్ధరాత్రి వేళలో, అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను మాత్రమే గ్రామస్తులు, యువత సహకారంతో అడ్డుకుంటున్నట్లు తెలిపారు. త్వరలో రెవెన్యూ, పోలీసులు, మైనింగ్, అధికారులకు వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పల్స కొండయ్య, జూలూరి రాములు, ఎరుకల బక్కయ్య, పబ్బు వెంకటేశ్వర్లు, ఎరుకల అశోక్ గౌడ్, జూలూరు అంజయ్య, వార్డు సభ్యులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తాం

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దుబ్బాక నర్సింహారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాబోయే ఎన్నికల్లో నల్లగొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేస్తామని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు దుబ్బాక నర్సింహారెడ్డి అన్నారు. మాజీ ఎంపీ, ఎమ్మెల్యే చకిలం శ్రీనివాసరావు శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం నల్లగొండ పట్టణంలోని రామగిరిలో గల చకిలం శ్రీనివాసరావు విగ్రహానికి టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్, డీసీసీ అధ్యక్షుడు కేతవత్ శంకర్‌నాయక్‌తో కలిసి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దుబ్బాక నర్సింహారెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో చకిలం శ్రీనివాసరావు ప్రమిదలా వెలుగుతూ కాంగ్రెస్ పార్టీకి ధైర్యంగా ఉన్నారని ఆయన సేవలను కొనియాడారు. టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఆదేశానుసారం త్వరలో నల్లగొండ నియోజకవర్గంలో హత్ సే హత్ జూడోయాత్ర నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి నల్లగొండ ఎంపీ ఉత్తంకుమార్‌రెడ్డి, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొంటారని తెలిపారు. హత్ సే హత్ జోడో యాత్రలో బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలలోకి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, తిప్పర్తి మాజీ జెడ్పీటీసీ తండు సైదులుగౌడ్, నల్లగొండ వైస్ ఎంపీపీ, కాంగ్రెస్ ఓబీసీ సెల్ జీల్లా అధ్యక్షుడు జిల్లపల్లి పరమేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆదిమల్ల శంకర్, కౌన్సిలర్లు కేసాని వేణుగోపాల్‌రెడ్డి, బొజ్జ శంకర్, జానయ్య, నాయకులు తుమ్మల లింగస్వామియాదవ్, పిన్నపురెడ్డి జాన్‌రెడ్డి, సుంకిరెడ్డి వెంకటరెడ్డి, పనస శంకర్, అల్లి సుభాష్‌యాదవ్, సైదులు, చర్లపల్లి గౌతమ్, రాజు పాల్గొన్నారు.



ఉప్పుమావులూరి సాంబశివరావు 73వ జయంతి

నవతెలంగాణ-తిరుమలగిరి

స్థానిక మున్సిపాలిటీచౌరస్తాలో సోమవారం సామాజిక తెలంగాణ మహాసభ,నాయీబ్రాహ్మణ సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాల ఉపాధ్యాయుడిగా ఖ్యాతి వహించిన ఉప్పుమావులూరి సాంబశివరావు (ఉ.సా) 73వ జయంతి నిర్వహించారు.ఈ సందర్భంగా సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య మాట్లాడుతూ సాంబశివరావు గొప్ప రాజకీయవేత్త అన్నారు.ఆధిపత్య కుల సంపన్న వర్గాల రాజకీయాలకు బహుజన ప్రత్యామ్నాయ రాజకీయ ఉద్యమ పార్టీ అవసరమని స్పష్టం చేశారన్నారు.మహాజన ఫ్రంట్ మహాజన పార్టీ నిర్మాణంలో కీలక భూమికను పోషించి, అణిచి వేయబడ్డ కులాల శ్రామిక వర్గాల సంఘాలు నిర్మించి, సామాజిక అణిచివేతకు, దాడులకు వ్యతిరేకంగా పలు ఉద్యమాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నెమ్మికంటి సైదులు, జంపాల సోమన్న, జంపాలరాజు, జంపాలవెంకన్న, రమేష్, కొత్తగట్టు యాదగిరి, ఫత్తేపురం యాదగిరి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కందుకూరి సోమన్న, దగ్గులకృష్ణమూర్తి, కందుకూరి వెంకన్న, గౌడహక్కుల రాష్ట్ర నాయకులు శ్రీకాంత్‌గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు

స్టడీ మెటీరియల్ అందజేత

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వనిపాకల గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం గుత్తా వెంకట్‌రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చైర్మెన్ గుత్తా అమిత్ కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు ట్రస్టు వారు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం దంతూరి సైదులుగౌడ్ కోరిక మేరకు మెటీరియల్ ఇవ్వడం జరిగిందని ట్రస్ట్ బాధ్యులు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దంతూరి సైదులుగౌడ్, కర్నాటి ఉప్పల్ వెంకట్‌రెడ్డి, సర్పంచ్ మేడి లింగమ్మ నరసింహ, రంగ వెంకటేశ్వర్లు, మేడి ఉపేందర్, ఉయ్యాల నరేష్, వెంకన్న, నాగరాజు, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : నాంపల్లి మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరి భా గాంధీ పాఠశాల, పసునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సోమవారం కస్తూరి ఫౌండేషన్ చెర్మెన్ కస్తూరి శ్రీచరణ్ సహకారంతో విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కో ఆప్షన్ సభ్యులు కర్నాటి శ్రీహరి స్టడీ మెటీరియల్‌ను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమం లో కస్తూరి ఫౌండేషన్ సభ్యులు ఎలకపల్లి మహేష్, సమ్మిడి నవీన్‌రెడ్డి, పిన్నింటి నరేందర్‌రెడ్డి,పెసర్ల హరీహరీష్, నాంపల్లి శివ, ప్రధానోపాధ్యాయులు సంజీవరావు, విజయశ్రీ, పాఠశాల ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం అందించాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

స్టడీ అవర్ సమయంలో పదవ తరగతి విద్యార్థులకు నాణ్యమైన అల్పాహార స్నాక్స్‌ను అందజేయాలని కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాయంత్రం సమయంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందజేసే అల్పాహారాన్ని వారు పరిశీలించి విద్యార్థులకు వండిన అల్పాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా అధైర్య పడకుండా రేపు జరగబోయే పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అధిక మార్కులు సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. వీరి వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంద సత్యనారాయణ, దేవకుమార్, ఉపసర్పంచ్ మంగ్యా నాయక్, ఖదీర్, సేవ, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 284 వ జయంతి ఉత్సవాలు ఈ నెల 22న హాలియలో నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆల్ ఇండియా బంజారా సేవాసంఘం సాగర్ పట్టణ అధ్యక్షులు రమావత్ మోహన్ నాయక్ పిలుపునిచ్చారు. వీరితో పాటు ఏఐబీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాబూరావు నాయక్, సాగర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మంగత నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రమౌళి, జవహర్ నాయక్, శివనాయక్ పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు


నవతెలంగాణ-నాగార్జునసాగర్

శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి, పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో సోమావతి అమావాస్య దినాన్ని పురస్కరించుకుని ఆలయ కమిటీ, పూజారి నారోజు ఆచారి ఆధ్వర్యంలో సోమవారం శివారాధన, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారి మాట్లాడుతూ సోమవతి అమావాస్య రోజున శివునికి అభిషేకం చేస్తే విశేషమైన ఫలితం లభిస్తుందని ఇందుకోసం తలార స్నానం చేసి శివుని పంచామృతాలతోనూ, జలంతోను అభిషేకించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు మూడవత్ లక్ష్మణ్ నాయక్, వెంకటేశ్వర్లు, శంకర్ పాల్గొన్నారు.

'హామీలు తప్ప ఆచరణ లేని బీఆర్ఎస్'

నవతెలంగాణ-చింతపల్లి

హామీలు తప్ప అభివృద్ధి ఎక్కడ జరగలేదని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. సోమవారం హత్ సే హత్ జోడోయాత్రలో భాగంగా చింతపల్లి మండలంలోని కుర్మపల్లి ,సాయిరెడ్డిగూడెం, ఎం.మల్లేపల్లి, పీకే మల్లేపల్లి, క్రిష్టారాంపల్లి, నరసింహపురం, రాయినిగూడెం గడియ గౌరారం గ్రామాలలో జోడయాత్ర జరిగింది. అనంతరం దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ గొప్పలు చెప్పుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం దేవరకొండ నియోజకవర్గం అన్ని అసంపూర్తిగా డబల్ బెడ్ రూమ్‌లో ఉన్నాయని, గతంలో గ్రామ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ వైస్ ప్రెసిడెంట్ దొంతం సంజీవరెడ్డి, చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, చింతపల్లి ఎంపీపీ కొండూరు భవాని పవన్‌కుమార్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల గోవర్ధన్, ఎరుకలి వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపీపీ వాంకుడవత్ రవికుమార్, మాజీ జెడ్పీటీసీ జటావత్ హరినాయక్, వైస్ ఎంపీపీ యాదయ్యగౌడ్, సింగిల్ విండో చైర్మెన్ లింగంపల్లి వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి నర్సిరెడ్డి, కాసారం శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు ఉప్పు శ్రీశైలం, ముద్ద గోని శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.



కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ -రాజాపేట

మండలంలోని రఘునాధపురం గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్ విడుదల చేయాలని కోరుతూ చేస్తున్నారు నిరాహార దీక్ష సోమవారం 195వ రోజుకు చేరుకుంది.ఈ దీక్షకి కల్వకుంట్ల కొమరయ్య బండరిరాజు కటకంనగేష్ ముత్యాలభిక్షపతి లెల్లపాటినర్సిరెడ్డి కుందనపల్లిరాజు ఎలగందులశ్రీనివాస్ , గోళికిరన్ ,యస్.కె.హుసేన్ బొమ్మనరేశ్ , పాముసత్తయ్య ఆడెపుశ్రీశేలం మద్దతు తెలిపి సంఫీుభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి గాడి పల్లి శ్రవణ్ ,ఎంపీటీసీ రేణుక పెంటయ్య గౌడ్, ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్ ,మాజీ సర్పంచ్ నరేందర్, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజాపేట

పట్టణ కేంద్రానికి చెందిన ఎర్రగోకుల పెద్ద లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. వారి కుటుంబానికి గొంగిడి ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఈశ్వరమ్మ శ్రీశైలం, ఫౌండేషన్ సభ్యులు సందుల భాస్కర్ గౌడ్, కాకర్ల ఉపేందర్, షర్టు తిరుమలేష్ , జస్వంత్ ,గుర్రం నరసింహులు, రేగు సిద్దులు ,రాజు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే నగేశ్ పూజలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండల కేంద్రంలోని శివాలయంలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ కుడుదుల నగేశ్ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వేదాటి సత్యనారాయణ శాస్త్రి స్వాగతం పలికారు. అమావాస్య సోమవారం మహాశివరాత్రి వరస రోజులు కావడంతో ఆలయంలో భక్తులు పోటెత్తారు. మహాశివుడికి పంచామృతాలతో అభిషేకం,అర్చనలు భక్తులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ సర్పంచ్ అకవరం మోహనరావు పాల్గొన్నారు.

రాఘవపురంలో ప్రజాగోస కార్యక్రమం

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని రాఘవపురం గ్రామంలో శక్తి కేంద్ర ఇన్చార్జి పారుపల్లి కృష్ణ హరి అధ్యక్షతన ప్రజా గోస బీజేపీ భరోసా శక్తి కేంద్ర కార్నర్ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికిఆ పార్టీరాష్ట్ర నాయకులు సుదగాని హరి శంకర్ గౌడ్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దూసరి రాఘవేంద్ర ,మండల ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి భాస్కర్, బూత్ అధ్యక్షులు మేకల శ్రీనివాస్ ,గిరబోయిన పరశురాములు, మల్లేష్ ,మిట్టపల్లి సతీష్ ,వస్పరి రామచంద్ర ,సోమయ్య ,రాములు, ఉమాపతి, పరశురాములు, ఎల్లేష్ ,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ మారడం వల్ల ఈ ప్రాంతానికి ఒనగూరిందేమీ ఏమీ లేదు

నవతెలంగాణ-రామన్నపేట

నియోజకవరం, ఈ ప్రాంత అభివృద్ధి కోసమే పార్టీ మారాల్సిన పరిస్థితి నెలకొందని చెప్పిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, అధికార పార్టీలోకి మారి స్వలాభం పొందారే కానీ, ఈ ప్రాంతానికి వరగపెట్టిందేమీ లేదని బీజేపీ జిల్లా అధ్యక్షులు పి వి శ్యాం ప్రసాద్ రావు ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలోని రహదారి బంగ్లా సమీపంలో ప్రజా గోష- బిజెపి భరోసా సభను పార్టీ మండల అధ్యక్షులు తాటి పాముల శివకృష్ణ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్ రావు మాట్లాడుతూ మాట్లాడుతూ ఈనెల పది నుండి 25 వరకు ప్రజాగోష బీజేపీ భరోసా సభలను ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా నిర్వహిస్తున్నామని, ప్రజా సమస్యలను తెలుసుకోవడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడమే ఈ సభ యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నగరగంటి మొగులయ్య, నాయకులు చేపూరి రవీందర్, మాడూరి ప్రభాకర్, గర్దాసు సురేష్, అక్కెనపల్లి సైదులు, దావనూరి రాములు, యాదాసు లక్ష్మణ్, బట్టే రమేష్, శాన గొండ మల్లికార్జున్, కట్ట యాదయ్య, ముగ్గు నరసింహ, డోగిపర్తి సుభాష్ పాల్గొన్నారు.

పుస్తకం మంచినేస్తం

నవతెలంగాణ-భువనగిరి

పుస్తకం మంచి నేస్తమని, పుస్తక పఠనం ఏర్పరచు కోవాలని పీసీసీ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్ తెలిపారు. మంగళవారం భువనగిరిలో ఏర్పాటు చేసిన నవతెలంగాణ పుస్తక ప్రదర్శన లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు చిన్నతనం నుండే పుస్తకం పట్ల అసక్తి ని పెంచాలన్నారు.దీంతో కథలు, నీతీ, రచన ఆసక్తి, పుస్తకాల పై అవగాహన పెరుగుతుందన్నారు. వైఎల్ఎన్ఎస బ్యాంకు డైరెక్టర్ చల్లగురుగుల రఘుబాబు మాట్లాడుతూ పుస్తకలతో శాస్త్రియ దృక్పథం పెరుగుతుందన్నారు. పుస్తకాలను ఆదరించాలన్నారు. భువనగిరిలో బుక్ ఫెర్ ఏర్పాటు చేసి అవగాహన పెంచాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వేరుశనగపంట సాగు చేస్తే అధికదిగుబడులు

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

పంట మార్పిడి కింద నూనెగింజల సాగు చేయడం ద్వారా అధిక ఆదాయంతో పాటు ఆహారభద్రతను సాధించవచ్చని కేవీకే సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఇన్చార్జి బి.లవకుమార్ అన్నారు.సోమవారం ఆత్మకూర్ఎస్ మండలలోని రైతు ఉత్పత్తిదారుల సంఘంలో కేవీకే గడ్డిపల్లి, వారు జాతీయ ఆహారభద్రత పథకంలో భాగంగా వేరుశనగ పంట సాగుపై సామూహిక ప్రదర్శన క్షేత్రాల ఏర్పాటు చేయడంలో భాగంగా రైతులకు వేపనూనె ఒక్క లీటర్, క్లోరిఫైరిపాస్ 500 ఎంఎల్ కార్బండిజం, మాంకోజెబ్ 500 గ్రామ్ పంపిణీ చేసి పంట సాగుపై అవగాహన కల్పించారు.వేరుశనగ పంట ద్వారా అధిక దిగుబడులను పొందవచ్చన్నారు.అదేవిధంగా వేరుశనగ పంటల్లో వచ్చే వివిధ రకాల చీడపీడలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి దివ్య, డైరెక్టర్లు వెంకట్రెడ్డి, సౌనయ్య, రవీందర్‌రావు,కేవీకే శాస్త్రవేత్తలు డి.నరేష్ ఎ.కిరణ్ రైతులు పాల్గొన్నారు.

డైరెక్టర్లు చెప్పిన వారికే ఉచితాలు:కేవీకే వారు వేరు శనగ రైతులకు అందజేసిన ఉచిత ఉత్పత్తులు డైరెక్టర్లు చెప్పిన వారికే అందజేశారు తప్ప అసలు పంట వేసిన రైతులకు ఉత్పత్తులు ఇవ్వడం లేదని ఆరోపిస్తున్నారు.కనీసం ముందస్తు సమాచారం లేకుండా హడావుడిగా సమావేశం ఏర్పాటు చేశారని ఆరోపిస్తున్నారు.

ప్రభుత్వమే స్వర్ణకారులకు ఓ దారి చూపాలి

- స్వర్ణకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కన్నెకంటి వెంకటేశ్వరాచారి

నవతెలంగాణ-రామన్నపేట



కార్పొరేట్ జువెలరీ సంస్థల రాక మూలంగా దాంతోపాటు పెరుగుతున్న ధరల పెరగడం తో స్వర్ణకారులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని స్వర్ణకారుల జీవితంలో మార్పు తీసుకురావడానికి ప్రభుత్వమే సంక్షేమ దారి చూపాలని స్వర్ణకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కన్నెకంటి వెంకటేశ్వరాచారి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండల కేంద్రంలోని స్వర్ణకార సంఘం భవనంలో స్వర్ణకారుల మండల సమావేశం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, గతంలో హామీ ఇచ్చిన విధంగా రూ.1,250 కోట్లు విడుదల చేసి ఆర్థికంగా స్వర్ణకారులను, విశ్వకర్మలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. 50 ఏండ్లు నిండిన ప్రతి స్వర్ణకార విశ్వబ్రాహ్మణులకు పెన్షన్ మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసచారి, నాయకులు శ్రీరామోజు నరసింహచారి, ఆకవరం శ్రీనివాసచారి, శ్రీరామోజు ఆదినారాయణచారి, కాంజోజు పాండురంగాచారి, మారోజు రాఘవాచారి, సురోజు పాండురంగాచారి, కూరెళ్ళ బిక్షమాచారి, మారోజు వెంకటాచారి, పిన్నోజు వెంకటాచారి, శుభకోటి శశి కృష్ణమాచారి, కంజోజు సైదులు చారి, శుభకూటి శ్రీకాంత్ చారి, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత హెల్త్‌క్యాంప్

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని గొల్లపల్లి, నెమలి కాలువ గ్రామాలలోని జెడ్పిహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాలల్లో సోమవారం దివిస్ లేబరోటరీస్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ డాక్టర్ శశిధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ గూడూరు శివశాంత్ రెడ్డి ప్రారంభించి విద్యార్థులకు ఉచిత మందులను అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ దివిస్ వారు గ్రామానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, టి అరుణ, పి వెంకటేశ్వర్లు, దివిస్ సి ఎస్ ఆర్ ఇంచార్జ్ వల్లూరి వెంకటరాజు, ఎస్ సాయి కృష్ణ, జి వెంకటేశ్వర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని తరిమికొట్టాలి

నవతెలంగాణ-భువనగిరి

అల్లర్లను సృష్టిస్తున్న మతోన్మాద బీజేపీని తరిమికొట్టాలని సీపీఐ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఎల్లంకి మహేశ్ అన్నారు. సోమవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర, కేంద్రాల్లో కుల, మతాల పేరుతో ప్రజలను రెచ్చగొడుతూ అల్లర్లు సృష్టిస్తున్న మతోన్మాద బీజేపీని తరిమికొట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ వస్తువుల అభిలాష్,మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత, భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, భువన కార్మిక జిల్లా అధ్యక్షులు లక్ష్మయ్య, చింతల మల్లేష్, మునునూరి వెంకటేష్, పూజిత పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

నవతెలంగాణ- భువనగిరి

పట్టణకేంద్రంలోని 15వ వార్డులో రూ.50 లక్షలతో సీసీ, డ్రైన్ నిర్మాణం పనులను సోమవారం మున్సిపల్‌చైర్మెన్ ఎన్నబోయిన అంజనేయులు, వార్డు సభ్యులు నాజియా జహంగీర్ రహమాన్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, నాయకులు శ్రీ కుశంగల రాజు, శ్రీ సున్నం వెంకటేష్, శ్రీ భాస్కర్ , శ్రీ ఉపేందర్, సిబ్బంది, పాల్గొన్నారు.

చకిలం జయంతి

భువనగిరి : స్థానిక జగ్జీవన్ రావు చౌరస్తా వద్ద మాజీ ఎంపీ చకిలం శ్రీనివాసరావు జయంతిని సోమవారం నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ విష్కరణ కమిటీ అధ్యక్షులు పోచంపల్లి రమణారావు ,ఆకారం రమేష్, రామేశ్వర రావు, కానాల శ్యాంసుందర్రావు, రామ్మోహన్ రావు, సురేష్ రావు, చకిలం నర్సింహారావు,వీరపాకనర్సింహ,నరసింహ, సలావుద్దీన్, గణపతిరావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో తాతా మనువడు మృతి

నవతెలంగాణ-కోదాడరూరల్





మండలపరిధిలోని కూచిపూడితండా గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తాతామనువడు మృతి చెందిన హృదయ విదారక సంఘటన సోమవారం చోటుచేసుకుంది.ఎస్సై సాయిప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం...మేళ్లచెర్వు మండలం రామాంజనేయులుతండాకు చెందిన తాతా మనవాళ్లు లకావత్ చిన్నబాలు, గోపీచంద్ సోమవారం ఉదయం పని నిమిత్తం టీవీఎస్ ఎక్సెల్ పై బుదాడ గ్రామం వైపు వెళ్తూ కూచిపూడి తండా శివారులో రోడ్డును క్రాస్ చేస్తుండగా సిమెంట్‌లారీ ఢీకొట్టింది.ఈ ఘటనలో తాత చిన్న బాలు(55) అక్కడికక్కడే మృతి చెందాడు. గోపిచంద్(12)కు తీవ్రగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.గోపీచంద్ కూచిపూడి గ్రామంలో జిల్లా ఉన్నత పాఠశాలలో 8వ తరగతి. కాగా చిన్న బాలు వ్యవసాయం చేస్తూ గ్రామంలో నివసిస్తున్నాడు. ఒకేసారి తాతా మనవాళ్ళు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.మృతుని భార్య రజిని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

8వ వార్డులో పారిశుధ్య పనులు

నవతెలంగాణ-భువనగిరి

పట్టణంలోని, 8వ వార్డు రాంనగర్ లో ఏళ్ల తరబడి పూడికతో కూడికపోయిన మురుగు కాల్వలలో పారిశుధ్య పనులు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఎన బోయిన ఆంజనేయులు, కమిషనర్ నాగిరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఇట్టబోయినసబితా గోపాల్ , వార్డు కౌన్సిలర్, పంగ రెక్క, స్వామి. సానిటరీ ఇన్స్పెక్టర్, కలకొండ స్వామి, బిఆర్ఎస్ వార్డు అధ్యక్షులు, సుదర్శన్ పాల్గొన్నారు.

మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి మండలంలోని హన్మపురం గ్రామంలో మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు ఎడ్ల రాజిరెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు,వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, నాగపురి కృష్ణ, దయ్యాల నరసింహ,ముల్లే నాగేంద్రబాబు,రాగాల శ్రీనివాస్, శ్రీనివాస్ పటేల్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు:హన్మాపురం శ్రీ మల్లికార్జున స్వామి ఉత్సవాలలో ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ ప్లానింగ్ కమిటీ మెంబర్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్ పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బీరు మల్లయ్య ఎంపీటీసీ ఏనుగు సంజీవరెడ్డి, ఏనుగు ధర్మారెడ్డి, వడిచర్ల కృష్ణ యాదవ్, శ్యామల రవి, సారా బిక్షపతి, దయ్యాల నరసింహ, డైరెక్టర్ మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్ యాదవ్, తుమ్మేటి వెంకటేష్ యాదవ్, బండి మల్లేష్ యాదవ్, రంగా అంజయ్య గౌడ్, కుసుమ ఆంజనేయులు నాగపూర్ బాలు పాల్గొన్నారు

పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని కొలనుపాక ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్ పాఠశాలలో అనేక సమస్యలు ఉన్నాయి వాటిని వెంటనే పరిష్కరించాలని ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు సుంకరి విక్రమ్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ పమేళా సత్పతి కి వినతిపత్రం అందజేశారు. ఆలేరు టౌన్ అధ్యక్షులు జావేద్ ,మండల వైస్ ప్రెసిడెంట్ కోటగిరి లక్ష్మణ్ ,యూత్ నాయకులు జల్లి నాగరాజు, మైనార్టీ సెల్ సెక్రెటరీ ఎండి మక్షుద్ తదితరులు పాల్గొన్నారు.

హమారా ప్రసాద్‌ను శిక్షించాలి

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్ర ప్రజాసంఘాల పిలుపు మేరకు హమారా ప్రసాద్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందున(గాంధీజీని గాడ్సే చంపినట్లు అంబేద్కర్ ను చంపే వాడి ని) వాక్యానించినందుకు ఎస్సీ ఎస్టీ పీడీఅక్ట్ నమోదు చేసి హామర్ ప్రసాద్‌ను కఠినంగా శిక్షించాలని సోమవారం భువనగిరి ఇన్స్పెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక బట్టు రామచంద్రయ్య, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులుబర్రె సుదర్శన్ , బండారు రవి వర్ధన్, పల్లెర్ల వెంకటేశం వడ్డేపల్లి దాసు. వర యాదగిరి, బర్రె ప్రకాష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ

గ్రామీణ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య

• ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

గ్రామీణ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం మన ఊరు మనబడి పథకాన్ని ప్రారంభించిందని దేవరకొండ శాసనసభ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని అంగడిపేట స్టేజి వద్ద గల అక్కంపల్లి ఆర్ అండ్ ఆర్ సెంటర్‌లో మన ఊరు మనబడి పథకంలో భాగంగా అభివృద్ధి చేసిన మండల పరిషత్ పాఠశాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలను అన్ని హంగులతో అభివృద్ధి పరచారన్నారు. ఆధునిక సాంకేతిక వనరులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ వై.వల్లపరెడ్డి, స్థానిక సర్పంచ్ కల్లూరి శ్రీనివాస్ రెడ్డి,మండల అభివృద్ధి అధికారి వి.మోహన్ రెడ్డి,మండల విద్యాధికారి తారి రాము,ఆర్ అండ్ బి డీఈ భాస్కర్, ఏఈ శ్రీనివాస్ బీఆర్ఎస్ నాయకులు ఎన్.లచ్చిరెడ్డి, ఎ.నర్సిహ్మా, కే.ప్రభాకర్‌రెడ్డి, పీ.రంగా రెడ్డి, వై.యాదగిరి, ప్రధానోపాధ్యాయులు తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.





బంజారాల జీవన విధానానికి ప్రకృతి మిళితం చేసిన సంత్ సేవాలాల్

నవతెలంగాణ-మిర్యాలగూడ

బంజారాల జీవన విధానానికి ప్రకృతికి మిళితం చేసిన దైవ సంభూతులు సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ అని సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్, మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు ధనవత్ చిట్టిబాబు నాయక్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల మిర్యాలగూడ నందు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా నియోజకవర్గస్థాయి వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు ప్రారంభిస్తూ ఆధ్యాత్మిక భావన, బంజారాల జీవన విధానము ప్రకృతి సంపదల విలువలు పెంచిన మహనీయుడు సేవాలాల్ జీవిత విశేషాల గురించి అపారమైన నైపుణ్యాలు ప్రదర్శించిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలిపారు. మండల విద్యాధికారి మలోతు బాలాజీ నాయక్ మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నియోజకవర్గస్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నామని ప్రతిభ చాటిన ప్రతి విద్యార్థికి మంగళవారం నియోజకవర్గస్థాయిలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలలో అతిథులచే బహుమతులు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి, తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోర్ర కృష్ణ కాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడి శ్రీహరి,మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు ధనవత్ చిన్నా నాయక్,గిరిజన విద్యార్థి సంఘం నాయకులు లావూరి రవీందర్ నాయక్, గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు కృష్ణ నాయక్,మండల నాయకులు కుర్యా శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చకిలం శ్రీనివాసరావు సేవలు చిరస్మరణీయం

• పీవీ. ప్రభాకర్‌రావు

నవతెలంగాణ-నల్లగొండ

పేద బడుగు బలహీన వర్గాలకు సర్దార్ చకిలం శ్రీనివాసరావు చేసిన సేవలు చిరస్మరణీయమని మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కుమారుడు పీవీ. ప్రభాకర్‌రావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో రామగిరి సెంటర్‌లో ఏర్పాటు చేసిన శ్రీనివాసరావు శతజయంతి ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై శ్రీనివాసరావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. పీవీ నరసింహారావుకి ఎంతో నచ్చిన రాజకీయ నాయకుడు చకిలం శ్రీనివాసరావు అని, ప్రజాదరణ కలిగిన నేత అన్నారు. ఎలాంటి దర్పం లేకుండా సాదాసీదాగా కనిపించడంతోపాటు ప్రజా సమస్యలపై ముందుండి పోరాడే వారని ఆయన సేవలను కొనియాడారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చకిలం శ్రీనివాసరావు కుమారుడు చకిలం అనిల్‌కుమార్ మాట్లాడుతూ రాజకీయ విలువలకు కట్టుబడి ప్రజా సమస్యల ధ్యేయంగా పనిచేశారని, ఆయన మృతి చెంది 27 ఏళ్ల గడుస్తున్నా ప్రజల్లో ఆయనపై అభిమానం తగ్గలేదన్నారు. జిల్లాలో ఒక్క పిలిపిస్తే చకిలం అభిమానులు భూకంపం సృష్టిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మున్సిపల్ చైర్మెన్ తిరునగరు భార్గవ్, భువనగిరి కాంగ్రెస్ నాయకులు పోత్నాక ప్రమోద్‌కుమార్, కొప్పోలు వెంకటేశ్వర్‌రావు, కన్నారావు, వేణుగోపాలరావు, రాజేశ్వరరావు, బర్రె జహంగీర్, అక్కిరాజు దుర్గాప్రసాద్, రాపోలు దత్త గణేష్, అరుణ్ కుమార్ దేశముఖ్, వినోద్‌రెడ్డి, రమణారావు, చామల శ్రీను, ఫిరోజ్, రంజిత్, స్థానిక కౌన్సిలర్లు బషీరుద్దీన్, పిల్లి రామరాజు, ఆలకుంట్ల మోహన్ బాబు, పున్న గణేష్, యమ దయాకర్ తదితరులున్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ- చింతపల్లి

సోమవారం చింతపల్లి మండలంలోని కుర్మేడు గేట్ నుంచి బ్రాహ్మణపల్లి వెళ్లే రహదారి బీటీ రోడ్డు పనులకు గాను ఒక కోటి 80 లక్షలు సాంక్షన్ అయ్యి పనులు ప్రారంభించినందుకు దేవరకొండ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ కు కురుమేడ్ ఎంపీటీసీ కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కుర్మేడు ఎంపిటిసి కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్ మరియు బిఆర్ఎస్ నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

అంబేద్కర్ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండల పరిధిలోని తోపుచర్ల గ్రామంలో బొప్పని అంబేద్కర్ గత కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యతో ఆదివారం రోజు మృతి చెందడంతో ఆయన కుటుంబానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తనయుడు నల్లమోతు సిద్దార్థ విచ్చేసి అంబేద్కర్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం అంబేద్కర్ కుటుంబానికి బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి 5000 రూపాయలు అందించారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య ఎంపీటీసీ కత్తి కనకా రెడ్డి,మాజీ సర్పంచులు గోపాల్ రెడ్డి, యాకోబు, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఏ రెడ్డ అంజిరెడ్డి, వార్డు మెంబర్ వీరన్న, జనార్ధన్, హిమామలి రహీం, శ్రీనివాస్ రెడ్డి, తంగేళ్ల సీతారాం రెడ్డి, మహమ్మద్ జహీద్, ప్రభాకర్ వల్లపుదాస్ రవి తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

పెండింగ్‌లో ఉన్న 3500 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని కోరుతూ ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్‌లో గృహ నిర్మాణశాఖ పీడీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ సుమారు 3500 కోట్ల రూపాయలు విడుదల కాక విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారన్నారు. ప్రయివేట్ కాలేజీ యాజమాన్యాలు చదువు పూర్తి అయిన కూడా ఫీజు రియంబర్స్‌మెంట్ రాకపోవడం వలన సర్టిఫికెట్లు విద్యార్థులకు ఇవ్వకపోవడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అగ్రవర్ణ పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమయ్యే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సెంట్రల్ కమిటీ మెంబర్ పెరిక చిట్టి, జిల్లా నాయకులు ఈగల సూర్య బిక్షం, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-నల్లగొండ

నల్లగొండ నియోజకవర్గంలో సోమవారం వివిధ కారణాల రీత్యా చనిపోయిన కుటుంబాలకి బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ టౌన్ ప్రెసిడెంట్ ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మెన్, 8 వార్డ్ కౌన్సిలర్ పిల్లి రామరాజు యాదవ్ భరోసా ఇస్తూ అండగా ఉంటున్నారు. సోమవారం ఇటీవల మున్సిపాలిటీ పరిధిలో మృతి చెందిన కుటుంబాలకు ఆయన ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం నల్లగొండ మున్సిపాలిటీ 44వ వార్డు మన్యంచెల్క జిల్లా పశువైద్యశాల వెనుక భాగంకి చెందిన గులాం రహ్మాని కిరాయికి ఉన్నా హఠాత్తుగా షార్ట్ సర్క్యూట్‌తో పెద్ద పెద్ద మంటలు వ్యాపించి ఇంట్లో ఉన్నా వస్తువులు మొత్తం పూర్తిగా కాలిపోయాయి. ఇతరుల ద్వారా పిల్లి రామరాజు యాదవ్ విషయం తెలుసుకొని స్వయంగా వెళ్లి క తక్షణ సహాయం 20,000 ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్తులో ఎటువంటి సహాయం కావాలన్నా తనను సంప్రదించండని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ బషీరుద్దీన్, జమ్ముతుల్, మహి జిల్లా ప్రధాన కార్యదర్శి అక్బర్ ఖాన్, ఇస్మా షరీఫ్ మత గురువులు మీర్జా బేగ్ , సుభాని నాసర్ హుసేన్ మౌలానా హుసేన్ తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్నం భోజన బియ్యం నాణ్యతగా ఉండాలి

నవతెలంగాణ-దేవరకొండ

విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన బియ్యం నాణ్యతగా అందించాలని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి భూడిగ వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించి విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేసి మాట్లాడారు. పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకునే ఈ పాఠశాలలో పౌష్టికాహారం అందక ఆర్థాకలితో అలమటిస్తున్న కడుపు మార్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన బియ్యం నాణ్యత గల బియ్యాన్ని అందించాలని, వంటవారి బిల్లులు రాక మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఒక పూట భోజనంపై దృష్టి సారించి, అధిక నిధులు కేటాయించి, నాణ్యమైన భోజనం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సుభాన్, రాహుల్, రేవతి, నవ్య, అఖిల, శోభ తదితరులు పాల్గొన్నారు.



గాంధీజీలో స్వపరిపాలనా దినోత్సవం



నవతెలంగాణ-చండూరు

చండూరు మండల కేంద్రంలోని స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ముఖ్యమంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా, మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా, అధికారులుగా ప్రజాప్రతినిధులుగా బాధ్యతలను అద్వితీయంగా నిర్వహించారు. ముఖ్యంగా చండూరు పట్టణంలో కాన్వాయ్ తో ముఖ్యమంత్రి పర్యటించి ఇందిరా గాంధీ, ప్రొఫెసర్ జయశంకర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గాంధీజీ పాఠశాల స్వపరిపాలన దినోత్సవం వేడుకలలో ముఖ్యమంత్రి చండూరులో ప్రవేశించిన విధంగా ర్యాలీగా వెళ్లడంతో పట్టణంలో ప్రజలంతా ఒకేసారి అవాక్కయ్యారు. చండూరు చౌరస్తా నందు సీఎం కొమ్మనబోయిన మధు మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేయుటకు పూనుకున్నామని, ఇప్పటికే పూర్తిస్థాయిలో సాగు తాగునీటి పథకాలను కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశామన్నారు. ముఖ్యమంత్రి విలేకరులు అడిగిన ప్రశ్నలన్నింటికీ సమాధానములు తెలిపారు. ముఖ్యమంత్రి ప్రసంగం జరుగుతున్న సమయంలోనే విపక్షాలైన బిజెపి, కాంగ్రెస్, సిపిఐ, సిపిఐ (ఎం) పార్టీల కార్యకర్తలు, నాయకులు చర్లగూడెం ప్రాజెక్టును త్వరగా పూర్తిచేయాలని, చండూరులో 100 పడకల ఆసుపత్రిని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రిగా కొమ్మనగోని మధు, గవర్నర్‌గా యం. శ్రీజ, విద్యాశాఖ మంత్రిగా పి. శ్రీజ, హోమ్ మినిస్టర్ గా ఆర్. పూజ, ఆర్థిక శాఖ మంత్రిగా తేజశ్రీ, కరస్పాండెంట్ గా సి.హెచ్. దీపిక, డైరెక్టర్ గా ఎం. లత, ప్రిన్సిపాల్ గా జె. వివేక్, డీఈవోగా వెన్నెల, ఎస్పీగా ధరణి ధరణ్ తమ పాత్రలను పోషించారు. అనంతరం బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మెన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ చెరిపల్లి రామయ్య, ప్రైమరీ ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, వెంకట్రావు, వినోద్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

● జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి
నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నియోజక వర్గ అభివృద్ధి కార్యక్రమం కింద చేపట్టిన పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణా రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో ఎంపీడీవోలు,ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి అసెంబ్లీ నియోజక వర్గ అభివృద్ధి కార్యక్రమం (సి.డి.పి) కింద మంజూరు చేసిన పనుల్లో 2017 – 18 సంవత్సరం నుండి పెండింగ్ లో నున్న పనులు,నర్సరీలు,పోడు భూముల పై మండలాల వారీగా జిల్లా కలెక్టర్ సమీక్షించారు.నియోజక వర్గ అభివృద్ధి నిధులతో ఆయా శాసన సభ్యులు,ఎం.ఎల్.సి.లు ప్రతి పాదించిన పనులు మంజూరు చేసి ఇంకా ప్రారంభించని పనులను వెంటనే ప్రారంభించాలని,నిర్మాణం లో, ప్రగతి లో ఉన్న పనులు త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.ఇప్పటికే పూర్తి చేసిన పనులకు సంబంధించి బిల్లులు, వినియోగిత ధృవీకరణ చేసి వెంటనే పంపించాలని సూచించారు. ఎంపీడీవోలు పనులు జరుగుతున్న ప్రదేశాలు పర్యటించి పనులను పర్యవేక్షించాలని,ప్రతి బుధ వారం సమావేశం నిర్వహించి ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ లతో సమీక్షించాలని ఆదేశించారు.రాష్ట్ర స్థాయి లో సమీక్షించ నున్న దృష్ట్యా పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని,నిర్లక్ష్యం వహించ వద్దని ఆయన అన్నారు. వచ్చే హరిత హారం కార్యక్రమం కు నర్సరీ లల్లో మొక్కలు సిద్ధం చేయాలని అన్నారు. ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు, గ్రామాలను విభజించు కొని నర్సరీ లు సందర్శించాలని,సమస్యలు వుంటే వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. నర్సరీ ల్లో మొక్కలు పెంచడం ఆలస్యం అయితే తక్కువ సమయం లో పెరిగే మొక్కలు పెంచడం చేయాలని అన్నారు. గత సంవత్సరంలో నాటిన మొక్కలు ఎండి పోకుండా వాటరింగ్ చేయాలని,మొక్కల రక్షణకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు.చని పోయిన మొక్కల స్థానం లో కొత్త మొక్కలు నాటాలని ఆయన ఆదేశించారు.ప్రతి శుక్రవారం వాటరింగ్ డే గా మొక్కలకు నీరు పోసి ఫోటో లు వాట్సప్ లో పెట్టాలని అన్నారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులకు ఎస్టిమేట్స్ జనరేట్ చేయాలని అన్నారు.ఉపాధి పనులకు కూలీల సంఖ్య తక్కువగా వుందని,ఎక్కువ సంఖ్యలో కూలీ లకు పనులు కల్పించాలని,ఎం.పి.డి. ఓ లు చొరవ తీసుకోవాలని అన్నారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు కింద చేపట్టిన పనులు కేంద్ర బృందం పర్యటన సందర్భంగా పరిశీలించి సూచించిన ఆదేశాలు పాటించాలని,పనులు చేపట్టే చోట పనుల వివరాలతో వర్క్ బోర్డ్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. సి.సి.రోడ్లు,మన ఊరు మన బడి కార్యక్రమం లో 20 లక్షలు పై బడిన పనులు ఎంపీడీవోలు ,సంబంధిత అధికారులు దృష్టి సారించాలని అన్నారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, ముఖ్య ప్రణాళిక అధికారి బాల శౌరి,జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా తెలంగాణ

నవతెలంగాణ-కట్టంగూరు

అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం మండలంలోని దుగునవెల్లి, ముత్యాలమ్మ గూడెం గ్రామాల పరిధిలో లో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని, ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాలలో మౌళిక వసతులను కల్పిస్తున్నారని తెలంగాణ అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉందని అన్నారు. దుగినవెల్లి, తుర్పుబాయిగూడెం, సవ్వలగూడెం, ముత్యాలమ్మ గూడెం,బిల్లంకాని గూడెం, చిన్నపురికాలనీ లలో 75 లక్షల యస్.డి.ఎఫ్,ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో చేపట్టనున్న సిసి రోడ్లు పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తరాల బలరాములు, నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, వైస్ చైర్మన్ పోగుల నర్సింహ,పిఏసిఎస్ చైర్మన్ నాక సైదులు, వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఊటుకూరి ఏడుకొండలు, తహసిల్దార్ దేశ్యానాయక్, ఎంపీటీసీలు మల్లబోయిన శ్రీలత, ఎడ్ల పురుషోత్తంరెడ్డి, తవిడబోయిన భవాని, సర్పంచులు వనం సైదమ్మ, వడ్డే సైదిరెడ్డి, గుర్రం సైదులు, పిన్నపురెడ్డి నర్సిరెడ్డి, భాషపాక పరుశరాములు, పిఏసిఎస్ డైరెక్టర్ కట్ట జానకిరెడ్డి, నాయకులు శ్రీను, లింగస్వామి, రాములు ఏపిఎం వినోద, ఏపీవో రామ్మోహన్ ఉన్నారు.

జిల్లా రైతుబంధు అధ్యక్షున్ని కలిసిన లింగారెడ్డి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



జిల్లా రైతు సమన్వయ సమితి నూతన అధ్యక్షుడిగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేపట్టినటువంటి చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డిని సోమవారం కొండమల్లేపల్లి మండల రైతు బంధు అధ్యక్షులు కేసాన్ లింగారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని జిల్లా అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డికి పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట జైపాల్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు రైతులు తదితర నాయకులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కుతో అభయం

నవ తెలంగాణ-నార్కట్‌పల్లి



కూతురు వివాహం చేసిన తల్లిదండ్రులకు కల్యాణ లక్ష్మి చెక్కు అభయమిస్తుందని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు సోమవారం మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మండలానికి చెందిన పలువురి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పులి సైదులు డిప్యూటీ తాసిల్దార్ మురళీమోహన్, ఎంపిటిసి చిరుమర్తి యాదయ్య గిర్దవర్ వరుణ్ దుబ్బాక శ్రీధర్ ,పాల్గొన్నారు

రేషన్ బియ్యం అమ్ముకుంటే కార్డు రద్దు

నవతెలంగాణ- చండూరు

రేషన్ కార్డు లబ్ధిదారులు ఎవరైనా రేషన్ బియ్యం అమ్ముకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకొని, రేషన్ కార్డు రద్దు చేస్తామని డి సి ఎస్ ఓ వి వెంకటేశ్వర్లు, అన్నారు మున్సిపల్ కేంద్రంలోని రేషన్ షాపును వారు తనిఖీ చేశారు. నెల పట్టికను పరిశీలించారు. రేషన్ నిర్వాహకులు సమయపాలన పాటించి , లబ్ధిదారులకు ప్రతినెల సరుకులు అందించాలన్నారు. రేషన్ షాపులు శుభ్రంగా ఉంచాలన్నారు. అలసత్వం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి నెల 23వ తేదీ వరకు దుకాణాలు తీసి ఉంచాలన్నారు.ఆయన వెంట ఆర్ ఐ సి ఎస్ లింగస్వామి ఉన్నారు.


భూ సమస్యలను శాంతి భద్రతల సమస్యలుగా వ్యవహరిస్తే చర్యలు

నవతెలంగాణ-నల్లగొండ

భూ సమస్యలను శాంతి భద్రతల సమస్యలుగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఎస్పీ అపూర్వరావు అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డేలో బాగంగా జిల్లా వ్యాప్తంగా పిర్యాదుదారులు వివిధ సమస్యల పైన వచ్చిన దాదాపు 20 పిర్యాదులు ఎస్పీ స్వీకరించి బాధితుల సమస్యల పైన సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడి బాధితులకు న్యాయం జరిగే విధంగా చేయాలి అని ఆదేశించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అధికారులు అందుబాటులో ఉండాలి అని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కువగా భూ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని, ఏదైనా సివిల్ వివాదాలకు సంబంధించినవి కోర్టులోనే పరిష్కరించుకోవల్సిందిగా సూచించారు. అలా అని భూ సమస్యలను శాంతి భద్రతల సమస్యలుగా చేసే చర్యలు తప్పవని అన్నారు. అధికారులు బాధితుల తరుపున నిలబడి కచ్చితంగా న్యాయం జరిగే విధంగా చేయాలి అని, చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ శాంతి భద్రతలను భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.

కోమటిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన రవీందర్

నవతెలంగాణ-నకిరేకల్



అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సభ్యులుగా నియామితులైన భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిని హైద్రాబాద్‌లో సోమవారం టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలి

● సీపీఐ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు
నవతెలంగాణ- చండూర్

ప్రజా సమస్యలపై బలమైన పోరాటాలు నిర్వహించాలని సీపీఐ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. సోమవారం చండూరు సిపిఐ కార్యాలయం మాధగోని నరసింహ భవన్‌లో నిర్వహించిన మండల కార్యవర్గ సభ్యుల సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలను ఉధృతం చేయాలని అన్నారు. పెట్రోల్ గ్యాస్ డీజిల్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తేవాలని డిమాండ్ చేశారు. బరిగల వెంకటేష్ అధ్యక్షత వహించిన సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు నలపరాజు రామలింగయ్య మండల కార్యవర్గ సభ్యులు పల్లె యాదయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు, తిపర్తి రాములు, బండమీది వెంకన్న, జిల్లా శ్రీను, దోటి వెంకన్న, గంటా రమేష్, సిహెచ్ ఉషయ్య తదితరులు పాల్గొన్నారు.


అతివేగంతో ఆటో పల్టీ... పలువురికి గాయాలు

● డ్రైవర్ పై కేసు నమోదు
నవతెలంగాణ-నల్లగొండ డెస్క్

అతివేగంగా ఆటో నడపడంతో కంట్రోల్ కాక ఆటో పల్టీ కొట్టడంతో పలువురికి తీవ్రగాయాలు అయిన ఘటన సోమవారం నిడమనూరు మండల పరిధిలో జరిగింది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ మండలం తుంగపాడ్ గ్రామానికి చెందిన పలువురు మహిళా కూలీలు కనగల్ మండలం ఎం. గౌరారం గ్రామంలో పుచ్చకాయలు కోసెందుకు కులీ పనులకు ఆటోలో బయలుదేరారు. మండల పరిధిలోని వెంకట్ నగర్ వద్దకు చేరుకున్న ఆటో అతివేగంగా అజాగ్రగా డ్రైవర్ నడుపుతూ ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి పక్కకు లాగడంతో అతివేగానికి బండి అదుపు తప్పి పంట పొలాల్లోకి పల్టీ కొట్టింది. దీంతో అందులో ఉన్న మహిళా ప్రమాద సమయంలో ఆటోలో సుమారు పదకొండు మంది కూలీలు ప్రయాణిస్తుండగా అందులో పోలేపల్లి సైదమ్మ మచ్చ సైదమ్మ లకు తీవ్ర గాయాలు కాగా గురమ్మ అంజమ్మ మచ్చ లక్ష్మీ కుమారి వీరమ్మ రాధిక కావేరి లకూ స్వల్ప గాయాయ్యాయి. పోలేపల్లి సైదమ్మకు నుదిటి బాగం పై తీవ్ర గాయాలు అవడం తో ఆమె అపస్మారక స్థితిలో ఉంది. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన 108 లో చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆటో ను అతివేగంగా అజాగ్రత్తగా నడిపి ప్రమాదానికి కారణమైన ఆటో డ్రైవర్ శంకర్ పై కెసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శోభన్ బాబు తెలిపారు.

ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి సాదాసీదాగా నర్సయ్య

నవతెలంగాణ-చిట్యాలటౌన్



ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి సాదా సీదాగా ఉండడాన్ని చూసి చిట్యాల పట్టణంలో పలువురు చర్చించుకున్నారు. సోమవారం ఇల్లందు నుంచి హైదరాబాదుకు తన పార్టీ పనుల మీద ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య చిట్యాల పురపాలిక కేంద్రంలో అల్పాహారం చేయడం కోసం ఓ హోటల్‌కు వచ్చారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి నిరాడంబరతను చూసి పలువురు ఆశ్చర్యానికి గురయ్యారు. ఖమ్మం జిల్లా ఇల్లందు నియోజక వర్గం నుండి ఆయన సీపీఐ (ఎంఎల్‌న్యూ డెమోక్రసీ) నుండి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. అదే సమయానికి అక్కడికి వచ్చిన నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు.

ముగిసిన దేహదారుఢ్య పరీక్షలు

నవతెలంగాణ-నల్లగొండ



పోలీస్ కానిస్టేబుల్స్ ఎస్సై ప్రాథమిక పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియం అభ్యర్థులకు ఈ నెల 15 వ తేదీ నుంచి 20 వ తేదీ వరకు 5 రోజుల పాటు దేహదారుఢ్య పరీక్షలను నిర్వహించారు. సోమవారంతో దేహదారుఢ్య పరీక్షలు ముగిశాయి. ఈ దేహదారుఢ్య పరీక్షలకు మొత్తం 4790 మంది అభ్యర్థులకుగాను, 4,049 అభ్యర్థులు హాజరుకాగా 1,252 మంది అభ్యర్థులు అన్ని విభాగాల (ఫిజికల్ టెస్టు) దేహదారుఢ్య పరీక్షలలో ఉత్తీర్ణత సాధించారని జిల్లా ఎస్పీ అపూర్వరావ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎంపిక ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా అత్యాధునిక పరికరాలను, సాంకేతికతను ఉపయోగించి ఎటువంటి లోటుపాట్లు లేకుండా, పూర్తి పారదర్శకంగా, గ్రౌండ్ మొత్తం సీసీ కెమరాల నిఘాలో అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కేఆర్‌కె.ప్రసాద్‌రావు, డీఎస్పీలు నరసింహారెడ్డి, నాగేశ్వరరావు, వెంకటగిరి, మొగిలయ్య, రమేష్, సురేష్, ఏఓ మంజు భార్గవి, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, సిబ్బంది, టెక్నికల్ టీం సిబ్బంది, మెడికల్ సిబ్బంది, డీపీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భార్యను కత్తితో పొడిచి భర్త పరార్

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వెంబావి గ్రామంలో భార్యను కత్తితో పొడిచి పరారైన ఘటన సోమవారం చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం అద్దంకి రాములమ్మ అనే మహిళను భర్త అద్దంకి సైదులు తగాదా పడి కత్తితో పొడిచాడు. రక్షించండి అని ఆమె కేకలు వేయడంతో సైదులు పరారయ్యాడు. రాములమ్మ తల్లి వెంబావి గ్రామం కాగా, భర్తది మునుగోడు మండలం కొరటికల్ గ్రామం. గత కొంతకాలంగా ఇరువురి మధ్య మనస్పర్ధలు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

కరపత్రాలు విడుదల

నవతెలంగాణ- చండూరు

స్థానిక మున్సిపల్ కేంద్రంలో ఈనెల 24 నుండి 28 వరకు జరిగే శ్రీ మార్కండేశ్వర స్వామి వారి 74 వ వార్షిక పంచాహ్నిక,శ్రీ పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవ,శ్రీ భూదేవి,నీళాదేవ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి భక్తోత్సవ ఆహ్వాన శుభ పత్రికను సోమవారం బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కర్నాటి విద్యాసాగర్ హైదరాబాదులో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోమటి వీరేశం,రావిరాల నగేష్,పులిపాటి ప్రసన్న,చిలుకూరి శ్రీనివాస్, గుంటి వెంకటేశం,గంజి వెంకటేశం,భీమనపల్లి శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.